నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
బుధవారం అక్టోబర్ 16, 2024

సంక్షిప్త వార్తలు...

సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతోపాటు, శాఖ పరమైన సమస్యలతో బాధపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. సమస్యలు వుంటే 9948685494లో తెలుపాలని అన్నారు. పోలీస్ సిబ్బంది ప్రతి శనివారం రావాల్సి ఉంటుందని, వారికి అనుమతి మంజూరు చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు.

ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్..

నవతెలంగాణ-నర్సంపేట

బకాయిలోని బోధన రుసుము, ఉపకారవేతనాలు ప్రభుత్వం విడుదల చేయాలని ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. మంగళవారం పట్టణంలోని సిద్దార్థ, ఆచార్య, బాలాజీ తదితర డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక బంద్ పాటించారు. పెండింగ్‌లోని బోధన రుసుము, ఉపకార వేతనాలు విడుదల చేయాలన్నారు. 2023 ఆగస్టు, సెప్టెంబర్‌లో గత ప్రభుత్వం విడుదల చేసిన రూ.600 కోట్ల ఉపకార వేతనాల మంజూరు టోకెన్ ఇచ్చినవి విడుదల చేయలేదన్నారు. బోధన రుసుము, ఉపకార వేతనాలపై ఆధారపడి నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంతంలోని కళాశాలల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని అన్నారు. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో ప్రయివేటు యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి మనస్థాపంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించని స్థితిలో నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యాలను ఆదుకుని విద్యార్థుల భవిష్యత్ కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్, ప్రభాకర్‌రెడ్డి, రామ్‌రాజ్, రమేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలి

నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్

నవతెలంగాణ - చెన్నారావుపేట

పోలిస్‌స్టేషన్‌లో కేసులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట పోలిస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలిస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పెట్టెలు, పోలీసుల పనితీరును పరిశీలించారు. పోలిస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిపట్ల గౌరవంగా ఉండాలని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించి ఎప్పటికప్పుడు కేసులను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో నెక్కొండ సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ నూతన ఏఈగా సృజన్

నవతెలంగాణ - చెన్నారావుపేట

చెన్నారావుపేట మండల పంచాయతీరాజ్ నూతన ఏఈగా సృజన్ బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా నియమించిన ఫలితాలలో పంచాయతీరాజ్ విభాగంలో ఏఈగా ఉద్యోగం సాధించి ఈనెల 6వ తేదీన హైదరాబాద్ లోని శిల్పారామంలో ఆర్డర్ కాపీని తీసుకున్నారు. పంచాయతీరాజ్ విభాగంలో చెన్నారావుపేట మండల ఏఈగా బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా రణధీర్...

నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా రణధీర్ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ కొద్ది సంవత్సరాలుగా మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా పనిచేసిన మంగీలాల్ దుగ్గొండి మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా నియమించిన ఫలితాలలో మిషన్ భగీరథ విభాగంలో ఏఈగా ఉద్యోగం సాధించి ఈనెల 6 వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పారామంలో ఆర్డర్ కాపీని తీసుకున్నారు. మిషన్ భగీరథ చెన్నారావుపేట మండల ఇంట్రా ఏఈగా బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.



జీవం జీ దీప్తికి ఎంపీడీఓ సన్మానం

నవతెలంగాణ - పర్వతగిరి

పారిస్ లో ఇటీవల జరిగిన పారాలింపిక్స్ 2024 లో పాల్గొని కాంస్య పథకం సాధించిన విజేత జీవం జీ దీప్తిని పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ ఆమె స్వగ్రామం పర్వతగిరి మండలం లోని కల్లెడ తన స్వగృహంలో మంగళవారం కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించి దేశం గర్వించేలా ఎదగాలని ఆకాంక్షించారు. ఆయనవెంట ఎంపీఓ పాక శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి గ్రామస్థుల భరోసా

నవతెలంగాణ-సంగెం

ఇటీవల అనారోగ్యంతో సంగెం గ్రామానికి చెందిన గుండేటి సంజీవ అకాల మరణం పొందారు. నిరుపేద కుటుంబం కావడం వల్ల ఆర్థిక అవస్థలో ఉన్న మృతుని కుటుంబానికి గ్రామస్తులు మేమున్నామంటూ ముందుకు వచ్చి ఆర్థికసహాయం చేశారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం అందించాలని పులి రాజశేఖర్ విన్నవించుకోగా గ్రామస్తులు 13620 రూపాయల విరాళాలు అందించారు. వాటిని మంగళవారం మృతుని భార్య, కొడుకుకు అందించారు. ఈ సందర్భంగా పులి రాజశేఖర్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పులి రాజశేఖర్, మెట్టుపల్లి రమేష్, గుండేటి కుమార్ స్వామి, ఆగపాటి రాజు, గుండేటి శ్రీకర్, పులి సాంబయ్య, గుండేడి కృష్ణ, గుండేటి కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మండల పశు వైద్యాధికారి కెరాజు

నవతెలంగాణ - పర్వతగిరి

పశువుల్లో ప్రధానంగా సోకే గాలి కుంటు వ్యాధి నివారణ కోసం టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ కె రాజు తెలిపారు. పర్వతగిరి మండలంలోని అనంతారం గ్రామంలో మంగళవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించబడునట్లు తెలిపారు. పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా నిరోధించటం కొరకు ఈ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. అనంతారం గ్రామంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో మొత్తము తెల్ల పశువులు 15, నల్ల పశువులు 78కి టీకాలు వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జె విఓ అమరావతి, గోపాల మిత్రలు కుమార్, లక్ష్మణ్, వెంకన్న పాల్గొన్నారు.

అవమానం భరించలేక యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ- నెక్కొండ



దసరా వేడుకల్లో జరిగిన ఇరు వర్గాల ఘర్షణతో మరుసటి రోజు యువకులు ఓ యువకుడిపై దాడి చేయడంతో అవమాన భారంతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెక్కొండ మండలం అప్పలరావుపేటలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం... దసరా వేడుకల్లో ఘర్షణ అనంతరం మరుసటి రోజు అప్పలరావుపేటకు చెందిన ఏడుగురు యువకులు అదే గ్రామానికి చెందిన బరుపటి గణేష్(22) అనే యువకుడిపై దాడికి పాల్పడ్డారు. మనస్థాపం చెందిన గణేశ్ గడ్డి మందు తాగాడు. హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. తన కుమారుడిని కొట్టగా మనస్థాపంతో గడ్డి మందు తాగి చనిపోయాడని మృతుడి తల్లి బరుపాటి కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అద్దె చెల్లించట్లేదని...

గురుకుల పాఠశాలలకు తాళం వేసి యజమానుల నిరసన

- గేటు ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రుల నిరీక్షణ
- స్పష్టత లేక వెనుదిరిగిన వైనం...
- క్రిమినల్ కేసులు పెట్టాలని మంత్రి పొన్నం సూచన

నవతెలంగాణ-భూపాలపల్లి/నర్సంపేట/గూడూరు/చెన్నారావుపేట/వరంగల్/తొర్రూర్

దసరా సెలవుల అనంతరం మంగళవారం నుండి పాఠశాలలు పునర్‌ప్రారంభమయ్యాయి. దీంతో పలు గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలకుచేరుకున్నారు. అయితే.. అప్పటికే తాళాలు తీయకపోవడంతో అయోమయంలో పడ్డారు. కొన్ని పాఠశాలల వద్ద ఇంటి యజమానులు బ్యానర్లు పెట్టగా, మరికొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పేవరకూ విషయం తెలియక తల్లిదండ్రులు తలలుపట్టుకున్నారు. 10 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో పాఠశాలలకు భవన యజమానులు తాళాలు వేశారు. ఈ విషయంపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. గురుకుల పాఠశాలలకు తాళాలు వేసిన ఇంటి యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్లను బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. రెండు, మూడు రోజుల్లో బిల్లులు చెల్లిస్తామని, సమస్యఉంటే అధికారులను కలవాలని ఆయన సూచించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠ శాలలో భవన యజమాని దేవదర్‌రెడ్డి, రేగొండ మండలం లింగాల క్రాస్ వద్ద కొనసాగుతున్న గణపురం మండలం గాంధీనగర్‌కు చెందిన మహాత్మా జ్యోతి పూలే(బాలికలు) భవనం యజమాని చిర్ర మహేందర్‌గౌడ్, రేగొండలో కొనసాగుతున్నభూపాలపల్లి మహాత్మా జ్యోతిబా పూలే(బాయ్స్) గురుకులం భవన యజమాని కటకం రాజు ఆయా గురుకులాలకు ఉదయం తాళాలు వేశారు. తాము నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదుంటూ తమ అద్దె చెల్లించే వరకు గేటు తెరిచేది లేదని గేట్లకు బ్యానర్లు ఏర్పాటు చేశారు. అయితే గాంధీనగర్ ఎంజేపీ లింగాలలో 640మంది విద్యార్థినులు, రేగొండలోని భూపాలపల్లి ఎంజేపీలో 450మంది విద్యార్థులు, మైనార్టీలో సుమారు 640మంది విద్యార్థులు ఉన్నారు. అయితే గేట్లు తీస్తారా లేదా ఏం జరుగుతుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆయా భవనాల యజమానులు తమకు అద్దె చెల్లించడం లేదం టూ ప్రధాన గేట్లకు తాళం వేసి విజ్ఞా పన నోటీసులు అంటించడంతో షాక్ అయ్యారు. సెలవుల అనంతరం హాస్ట ల్ కు చేరుకుంటున్న విద్యార్థులు, తల్లిదండ్రులు గేటు ముందు చాలా సేపటి వరకు నిరీక్షించారు. ఆయా గురుకులాల ప్రధానోపాధ్యాయుల నుండి స్పష్టత లేకపోవడంతో చేసేదేమిలేక ఇంటికి తిరిగి పయనమయ్యారు.













10 నెలల అద్దె రుసుమును చెల్లించాలి..

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, హాస్టళ్లకు యాజమాన్యాలు తాళాలు వేశారు. మంగళవారం భవనాల యాజమాన్యాలు మాట్లాడుతూ 10 నెలలుగా గురుకుల పాఠశాలలకు, హాస్టళ్లకు ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదన్నారు. భవనాల నిర్మాణానానికి తీసుకొచ్చిన అప్పులు చెల్లించలేని స్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. వెంటనే పెండింగ్ అద్దె చెల్లించాలని అప్పటిదాకా తెరిచేది లేదని స్పష్టం చేశారు. అలాగే వరంగల్ జిల్లా ఉర్సు గుట్ట వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల భవనానికి అద్దె చెల్లించడం లేదని భవనానికి భవన యాజమాని తాళం వేశారు. బతుకమ్మ దసరా పండుగ సెలవులు పూర్తి అయ్యి పునర్‌ప్రారంభం కావడంతో సిబ్బంది పాఠశాలతో పాటు కళాశాల కు రావడం తో గేటుకు తాళం వేసి ఉండడంతో సిబ్బంది ఒక్కసారి అవాక్కయ్యారు. పాఠశాల భవనం బయటే నిలబడినామని సిబ్బంది తెలిపారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ స్థానిక పోలిస్ స్టేషన్‌లో భవన యాజమానిపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అలాగే చెన్నారావుపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్ భవనానికి భవన యజమాని కంది గోపాల్‌రెడ్డి మంగళవారం తాళం వేశారు. దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్ చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ భవనంలో గత కొద్ది సంవత్సరాలుగా నడుస్తుంది. అంతేకాక హాస్టల్ కూడా ఇందులోనే కొనసాగుతుంది. గత కొన్ని నెలలుగా భవనానికి సంబంధించిన అద్దె డబ్బులను చెల్లించకపోవడంతో భవనానికి తాళం వేసినట్లు తెలిపారు. వెంటనే భవనంకు సంబంధించిన అద్దె డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. అలాగే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మత్రిమిట్ట సమీపంలో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయ భవన సముదాయ యజమాని నితిన్ తనకు పది నెలలుగా అద్దె చెల్లించడం లేదంటూ మంగళవారం ఉదయం 8 గంటలకు మెయిన్ గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. ఇప్పటికే పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయ బందం సిబ్బంది మొత్తం బయటనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత ప్రైవేటు భవన యజమానుల అసోసియేషన్ సూచన మేరకు తిరిగి భవన యజమాని మెయిన్ గేట్ తాళం తీశారు. దీంతో సమస్య సద్దుమణిగింది. అలాగే తొర్రూరు పట్టణంలోని జ్యోతిరావు పూలే, బీసీ గురుకుల పాఠశాల, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లకు యజమానులు తాళాలు వేసి నిరసన తెలిపారు.

> **విధిలేని పరిస్థితుల్లోనే నిరసనలు**
>
> 8నెలలుగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఎని మిది నెలలుగా వేచి చూసాం. అయినప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం బకాయిలు చెల్లించకుండా తీవ్ర జాప్యం చేస్తున్నది. ఒక్క తొర్రూరు పట్టణంలోనే సుమారు రూ.60లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉంది. ఉన్నతాధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినం. అయినా సమస్య పరిష్కారం కాలేదు. విధిలేని పరిస్థితుల్లో మా బాధలు ప్రభుత్వం దష్టికి తేవడానికి మాత్రమే తాళాలు వేసి నిరసనలు తెలిపాం. ప్రభుత్వం స్పందించి బకాయిలు చెల్లించి ఆదుకోవాలి.
>
> **-గురుకుల పాఠశాలల అద్దె భవనాల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమాన్ల దేవేందర్ రెడ్డి**

రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- రామప్పలో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్-2024 కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ - ములుగు





రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని, ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం వెంకటపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పలో 3వ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్-2024 ట్రెనింగ్ ప్రోగ్రామ్, యువ టూరిజం క్లబ్ ట్రెనింగ్ ప్రోగ్రామ్-2024ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 - వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తున్నదని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్, తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి మొత్తం 80మంది వాలంటీర్స్ పాల్గొంటున్నట్లు తెలిపారు. చరిత్ర సాంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్, ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని తెలిపారు. తద్వారా చరిత్ర గురించి అవలోకనం చేసుకోవచ్చని చెప్పారు. ప్రొఫెసర్ పాండురంగారావు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ మెంబర్ శ్రీధర్‌రావు, జిల్లా టూరిజం అధికారి శివాజీ, ములుగు డిగ్రీ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ లత, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాపూర్ రాజు, యోగ టీచర్ యోగి రాంబాబు, రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్ వెంకటేష్ కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివ ద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్, రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్, హైదరాబాద్ సిటీ కాలేజ్, వరంగల్ పింగిలి మహిళా కాలేజీ, కాకతీయ యూనివర్సిటీ, టూరిజం , ములుగు డిగ్రీ కాలేజ్, తమిళనాడు ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్, హైదరాబాద్ జెఎన్టీయూ ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్



ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం కారణంగా మహిళల్లో ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం అధిగమించవచ్చన్నారు.ఫోర్టిఫైడ్ బియ్యం ప్రజలు వినియోగించేలా అవగాహన కలిగించాలన్నారు. ఎంఎల్ఎస్. పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం ఉండేలా చూడాలన్నారు. థంబ్ వేసిన వెంటనే డీలర్లకు రేషన్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, వినియోగంపై సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడిన ఏడుగురు రేషన్ డీలర్లుపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలను సీజ్ చేసినట్లు చెప్పారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేసి మెనూను పరిశీలించాలని సూచించారు. అంతకుముందు సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడారు. జిల్లాలోని 2 లక్షల66వేల 664 లబ్ధిదారులకు 509 రేషన్ షాపులలో ద్వారా ప్రతినెల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాలోని 919 అంగన్‌వాడీసెంటర్ల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం కింద గర్భిణులు, బాలింతలకు పౌష్టికా హారం అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉమారాణి , డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సిఈఓ రామి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డిఎం సంధ్యారాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, రేషన్ దుకాణ డీలర్ సంఘ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షులు రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఎండిపోయిన వరి దుబ్బులతో ధర్నా నిర్వహించినారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. 10రోజులుగా రైతులు లక్నవరం చెరువు కింద శ్రీరాంపతి కాలువ చివరి ఆయకట్టు రైతులు కాల్వల చుట్టూ తిరిగిన నీరు రాక 60 -70 ఎకరాలలో పంట ఎండిపోయిందన్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టారని, తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాలువపై సుమారు 250 మోటార్ల ద్వారా అక్రమంగా సాగు చేయడం వల్ల నీరు అందడం లేదన్నారు. చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎండిపోయిన పంటలను సర్వే చేయించి ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సజన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన పంటలను పరిశీలించాలని ఏవోను ఆదేశించారు. నష్టపరిహారం ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తీగల ఆగిరెడ్డి, పొదిల చిట్టిబాబు రైతులు రాసపోతు రవీందర్, మారబోయిన సారయ్య, బానోతు మంగ్యనాయక్, వీరన్న శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు

- మరో వారంలో కొనుగోలు..
- సమీక్షలో కలెక్టర్ పి. ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ జిల్లాలో పత్తికొనుగోళ్లకు అన్నిఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలుకు సంబంధించి సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్ తూనికలు, కొలతలు, పోలీసు,రవాణ తదితరశాఖల అధికారులతోపాటు జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో పత్తి రైతులు ఎంతమంది వున్నారు ? ఎంత విస్తీర్ణంలో పత్తి సాగయ్యింది ? గతంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తాయా? ఆయా శాఖలు సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తివస్తుందని, ప్రస్తుతం వస్తున్న పత్తిలో తేమ శాతం అధికంగా వుంటుందని, నవంబర్ మొదటి వారంలో నుండి రైతుల నుండి అధిక శాతం పత్తి వస్తుందని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల మూడోవారం నుండి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి సందేహాల నివృతి కోసం టోల్‌ఫ్రీ నెంబర్ అందుబాటులో వుంచాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి పత్తి కొనుగోలు ఎప్పటి నుండి ఎప్పటి వరకు చేపట్టే సమయం వివరాలను తెలిపేలా కరపత్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

పత్తినిఆరబెట్టి తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిన్నింగ్‌మిల్లులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి విస్తృత ప్రచారం కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. పత్తి విక్రయించిన రైతులు బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైన తమ ఆధార్ కార్డును ఏఇఓలు సేకరించేవిధంగా చూడాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి రవీందర్ సింగ్‌కు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిన్నింగ్‌మిల్లుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని అందుకు తగిన చర్యలను తీసుకోవాలన్నారు. వర్షాలుపడుతున్నందున ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖఅధికారి అనురాధ, సీసీఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంపీఐ వేణుగోపాల్, ఇతర శాఖాధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన కేయూ ఉద్యోగ కార్మికులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 40మంది మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ , యూనివర్సిటీల రాష్ట్ర అధ్యక్షులు మెట్టురవి ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో చేరారు. సీఐటీయూలో చేరిన వారికి రాగుల రమేష్ కండువాలు కప్పిఆహ్వానించారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ ఐక్యత, పోరాటం నినాదంతో సీఐటీయూ గత 50 ఏళ్లుగా ఉద్యోగ , కార్మిక సమస్యలను పోరాడి సాధించిందని దానికి ఆకర్షితులై చేరుతున్న వారి సమస్యలపట్ల రాబోయేకాలంలో ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ ఉద్యోగ, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలకు ఇవ్వాల్సిన గ్రాంట్‌లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నాయని దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉద్యోగులకు కనీస వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. యూనివర్సిటీల బలోపేతం కోసం రాష్ట్ర బడ్జెట్లో నిధులను కేటాయించాలని రమేష్‌డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను తక్షణమే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూలో చేరిన వారిలో ఎర్రెల్లి శోభన్‌కుమార్, మామిండ్ల పున్నంచందర్, ఇంద విజయరావు, అలవాల రంజిత్ , దామెర రణధీర్, పత్యం నాగరాజులతోపాటు కార్మికులున్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనివర్సిటీస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కచ్చకాయల చిరంజీవి, కేయూ అధ్యక్షులు ఆకుతోట రామచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, పల్లం రాజు, మధు, ఇ.సందీప్, శోభ, రజిత, సంగల్ శ్రీనివాస్‌లతోపాటు ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి భాద్యత

నవతెలంగాణ-హసన్‌పర్తి



పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని హసన్‌పర్తి వైద్యాధికారి మహేందర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లాపురంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి 22మందికి డెంగ్యూ, మలేరియా వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో ఎవరికి వ్యాధి నిర్ధారణ కాలేదని వైద్యాధికారి తెలిపారు. వైద్యశిబిరంలో 65మంది గ్రామస్తులు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ విజయగిరి సురేష్, పిహెచ్ఎస్ మేరీ, సూపర్వైజర్ రూతమ్మ, హెల్త్‌అసిస్టెంట్స్ సంతోష్, నాగయ్య, ఏఎన్ఎంలు శాంత, సుమలత, ఆశాలు శోభ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు మల్లికార్జునస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు మల్లికార్జునస్వామి వారి హుండీ ఆదాయం రూ.25.35 లక్షలు సమకూరినట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024 జూలై16 నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు 89 రోజులకు హుండీ ద్వారా రూ.4,62,444లు, టికెట్‌ల ద్వారా రూ.20,73,376లు మొత్తం రూ.25,35,820లు ఆదాయం వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ, వరంగల్ డివిజనల్ పరిశీలకులు ఎ.అనిల్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ రాకేష్, యుగేందర్, రమేష్, శ్రీ లక్ష్మీవేంకటేశ్వర సేవ సమితి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



వడ్డేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ వినూత్న వైస్ ప్రెసిడెంట్ రొండ్ల రాజిరెడ్డి సతీమణి రొండ్ల అనిత జన్మదినం సందర్భంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు పండ్లు, పెన్నులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతోని చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వినూత్న ప్రెసిడెంట్ జయశ్రీ, వైస్ ప్రెసిడెంట్ రొండ్లరాజిరెడ్డి, కార్యదర్శి డేవిడ్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు : అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రైతులుదళారులను నమ్మి మోసపోకూడదని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు తేమ లేకుండా వరి ధాన్యాన్ని తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకోవాలని సూచించారు. ఒక క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320లు బి గ్రేడ్ వర్గానికి 2300 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ బ్యాంకు ఎకౌంటు బుక్కు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుక్కినే సంతాజీ, ఐకెపి ఎపిఎం రవీందర్ తదితరులున్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-నయీంనగర్

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్‌ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ మండలం ప్రథమ మహాసభ మంగళవారం హనుమకొండ రాంనగర్ సీఐటీయూ భవన్‌లో ఇమ్మడి సాగర్, మంద సువర్ణల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు హనుమకొండ మండలంలోని అన్ని మున్సిపల్ డివిజన్లో నుండి వందమంది ప్రతినిధులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ రంగ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులను పర్మినెంట్ చేసేవరకు ప్రతీనెలా రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమాన పనికి సమానవేతనం అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును సైతం ఉల్లంఘిస్తూ కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి గురిచేస్తుందని విమర్శించారు. పనుల స్వభావరీత్యా ప్రభుత్వ కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేసేపని ఒకటే అయినా వారికి అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందని విమర్శించారు. అనంతరం బొట్ల చక్రపాణి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్య దోపిడి వర్గాలకు అనుకూల లేబర్ కోడ్లను తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చిందని విమర్శించారు. టీ.ఉప్పలయ్య మాట్లాడుతూ వరంగల్ నగరకార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

అనంతరం సీఐటీయూ మున్సిపల్‌యూనియన్ హనుమకొండ మండల కమిటీని 39మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ మండల అధ్యక్షుడిగా ఇమ్మడిసాగర్, కార్యదర్శిగా యాస బాబు, గౌరవ అధ్యక్షులుగా టీ.ఉప్పలయ్య, గౌరవ సలహాదారులుగా కృష్ణస్వామి, మారపాకఅనిల్, శ్యామ్, కోశాధికారిగా మాతంగి నవనీత, ఓర్స్ అనిల్, మంద, పి.అశోక్, సువర్ణ, పార్వతి, సునీత, రాజేష్, కారు సుర్జిత్, వడ్డెమాని శ్రీనివాస్,బాబు, మల్లికార్జున్, రంజిత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోయే మూడేళ్ల వరకు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు.

'సఖి' సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సుబేదారి

సఖి కేంద్రంలో అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సేవలకు సంబంధించిన పోస్టర్ తో పాటు వీడియోను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న మహిళలు సఖి కేంద్రాన్ని సంప్రదించినట్లయితే బాధిత మహిళలకు బాసటగా నిలుస్తుందన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలు సఖి కేంద్రం వాట్సప్ నెంబర్ 7382983088, ఉమెన్ హెల్ప్ లైన్ 181 ద్వారా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులతో పాటు సఖి కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి







- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య

నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీటిసౌకర్యం కల్పించడంతోపాటు మరుగుదొడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ ఎంఈఓ విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెడ్పీఉన్నత పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వాటి గురించి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమి టీ ఆధ్వర్యంలో తాగునీరు, మరుగుదొడ్ల మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ, హెచ్ఎంలకు సూచించారు. వాటి పనులను మొదలుపెట్టి త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎపిఓ రాజిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విధుల పట్ల వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి

హనుమకొండ డెస్క్ : విధుల పట్ల వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ప శు వైద్యశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలోని పశు వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పశువులకు అవసరమయ్యే శస్త్ర చికిత్సలు ఎక్కడ నిర్వహిస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పశుసంవర్ధక మున్సిపాలిటీశాఖల ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అందుకు తగిన స్థల సేకరణ, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని, పశు వైద్యశాల భవన మరమ్మత్తు కోసం ప్రతిపాదనలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో డాక్టర్ కే.నారాయణ, పశుసంవర్ధక ఏడి డాక్టర్ విజయ్‌భాస్కర్, తహసిల్దార్ వెంకటభాస్కర్, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వచ్చిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు మార్త బిక్షపతి, నిరంజన్, భాస్కరచారి, రాజభద్రయ్య, లింగమూర్తిలు వంద పడకల ఆస్పత్రి భవన నిర్మాణపనులు త్వరగా పూర్తిచేసేలా చొరవచూపాలని వినతిపత్రం అందజేశారు.

విజ్ఞాన గని భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారతరత్న, దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం విజ్ఞాన గని అని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఆయన కీర్తి అజరామరం అన్నారు. కలాం సేవలు ఈ దేశం మరవదని అణు ఆయుధ రూపకల్పనలో, క్షిపణుల తయారీలో ఆయన కృషి ప్రపంచానికే మార్గదర్శమైందన్నారు. కలాం జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, బాబురావు, నాయకులు పులి రజినీకాంత్, నయీమొద్దీన్, రవీందర్ రావు, జానకీ రాములు, రామూర్తి, మాలకుమ్మరి పరుశురాములు, మహమూద్, గబ్బెట శ్రీనివాస్, రాజు, ఖలీల్, వీరు, విజయ్, యాకుబ్, రఘు, గౌస్ ఖాన్, మహేష్, తరితరులు పాల్గొన్నారు.

నవతరానికి స్ఫూర్తి అబ్దుల్ కలాం : సంగని

కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ ఎంతో తెలుస్తుంది. అలాగే సామాన్య కుటుంబంలో జన్మించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించిన భారతరత్న అబ్దుల్ కలాంను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశర్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో ఫూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా మల్లేశ్వర్ హాజరై కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో అనేక కష్టాలను ఎదుర్కొని, మొక్కవోని దీక్ష, ఆత్మవిశ్వాసంతో విద్యాభ్యాసం కొనసాగించారన్నారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతర సాధనతో ఇంజనీర్‌గా, శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా తన సేవలను జాతికి అందించారన్నారు. కష్టాల నుండి రాష్ట్రపతిగా ఎదిగినటువంటి అబ్దుల్ కలాం జీవిత చరిత్రను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు టి.శాస్త్రి,ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు కొట్టె భాస్కర్, మోటె చిరంజీవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

పరకాల నియోజకవర్గ పట్టణ కేంద్రంలో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీ విలీనమైన రాజపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమీకృత గురుకులపాఠశాల నిర్మాణం కొరకు ప్రభుత్వ స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని అందులో భాగంగా పరకాల నియోజకవర్గం పట్టణ కేంద్రంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించడం జరిగిందని అధికారులు 19 ఎకరాల 34 గుంటలు ప్రభుత్వ స్థలం ఉన్నట్లుగా హద్దులు ఏర్పాటు చేయడం చేయడంతో ఆ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలు సమీకత గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, తహసిల్దార్ వెంకట భాస్కర్, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగపద్మజ



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగ పద్మజ అన్నారు. సోమవారం ఆత్మకూరు పెద్దచెరువు వెనకాలగల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 791ను ఆక్రమించుకుంటున్నారని ఆ గ్రామ ప్రజలు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం డీఆర్డీఓ నాగపద్మజ , ఏపీడీ శ్రీనివాసరావులు ఆక్రమణకు గురైనా ప్రభుత్వం స్థలాన్ని పరిశీలించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం వెనకాల గల రోడ్డునిర్మాణం గురించి చేసిన దరఖాస్తు ఆధారంగా ఆస్థల పరిశీలనచేసి ఉపాధిహామీలో ఫార్మేషన్ రోడ్డు అంచనా వేయాలని ఈజీఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్ధార్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపిఓ రాజిరెడ్డి, ఈసీ శ్రీధర్, రాము, టిఏలు సురేష్, శ్రీధర్, సుధాకర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-హనుమకొండ డెస్క్



పరకాల, నడికుడ మండలాల్లో మంగళవారం ఉదయం టాస్క్‌ఫోర్స్, పోలీసుల ఆధ్వర్యంలో దాడులు చేసి అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ బి య్యాన్ని పట్టుకున్నట్లు సీఐ వి.క్రాంతి కుమార్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని వెలంపల్లిరోడ్ జ్యోతిరైస్ మిల్లులో అక్ర మంగా నిల్వఉంచిన 101.53 క్వింటల్లా పీడీఎస్ బి య్యాన్ని టాటా ఏసీ గూడ్స్‌వాహనంలో ఎక్కిస్తున్న క్రమంలో దాడిచేసి సుమారు రూ.1.50 లక్షల విలువైన 203 బస్తాల్లోని 101.53 క్వింటాళ్ల బి య్యం స్వాధీనం చేసుకుని జ్యోతిరైస్‌మిల్ యాజమాని భూషి రఘు, వాహన యాజమాని సుంకనపల్లి ఉప్పలయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నడికుడ మండలం లోని చర్లపల్లిలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ పట్టుకొని పరుష వేణి కుమారస్వామి, తూర్పాటి ఐలయ్యలను అదుపులోకి తీసు కొని వారి నుండి బొలెరో వాహ నంతో పాటు ఇద్దరు నుండి రూ. 90వేల విలువైన 60 క్వింటాళ్ల బి య్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్స్పెక్టర్లు రాజు, భాను ప్రసాద్, పోలీస్ సిబ్బంది సుధాకర్, కోటయ్య, నరసింగం, సంతోష్, శ్రీనివాస్ , భాస్కర్‌లు పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

చలివాగు పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ : ఎస్సై ప్రసాద్



నవతెలంగాణ - టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల-రాఘవరెడ్డిపేట మధ్య ఉన్న వంతెన చలివాగు పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్టు టేకుమట్ల మండల ఎస్సై ప్రసాద్ మంగళవారం తెలిపారు. గతంలో వరద తాకిడికి బ్రిడ్జి కూలిపోవడంతో అక్కడ లోతైన ప్రదేశంగా ఏర్పడిందని అన్నారు. ఇదివరకు చాలా సార్లు హెచ్చరికలు జారీ చేశామని చెప్పినా కూడా ప్రజలు తెలియ కుండా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. తెలిసీతెలియక ఎవరైనా వెళ్లి స్నానాలు కానీ, ఈతలు కొట్టడం, సరదా కోసం వెళ్లడం లాంటివి చేయకూడదని, మత్స్యకారులకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు.

మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్‌గా పూర్ణచందర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయితి పరిధి జంగిడిపల్లిలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల నూతన ప్రిన్స్‌పాల్‌గా పూర్ణచందర్ మంగళ వారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన దూడ వెంకటే శ్వర్లు ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా కరీంనగర్ జిల్లా వీన వంక మండలానికి బదిలీపై వెళ్లారు. కోరుట్ల నుంచి బదిలీపై వచ్చిన పూర్ణచందర్ ప్రిన్స్‌పాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో కెమిస్ట్రీ పోస్టు ఖాళీగా ఉన్నందున అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కేటీపీపీ సీఈని కలిసిన యూనియన్ నాయకులు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్(కేటీపీపీ) లో నూతన చీఫ్ ఇంజినీర్‌గా బాధ్యతలు చేపట్టిన చిత్తప్రగడ ప్రకాష్‌ను తె లంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 యూనియన్ జెన్‌కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓఅండ్ఎం కార్మికుల పదోన్నతులు కల్పించేందుకు, డీపీపీ కండక్ట్ అర్టిజన్ కార్మికులకు యూనిఫాం, రేయిన్ కోట్ అందజేత, సీనియారిటీ జాబితా విడుదల, తదితర సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్వీకేఎస్ రాష్ట్ర నాయకులు, కేటీపీపీ రిజినల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లింగంపెల్లి రాజేశ్వరరావు, తోట మల్లిక్ సభ్యులు, అర్టిజన్ కార్మికులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

మల్లారంలో సీసీ రోడ్డు కబ్జా...

చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి పిర్యాదు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో మల్లారం గ్రామంలోని 8వ వార్డులో సీసీ రోడ్డును కబ్జా చేసి, రోడ్డును అనుకొని ప్రహరీ నిర్మాణం చేపట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన నేరుడుగొమ్మ కాంతారావు గ్రామ పంచాయతీ నిబంధనలను ఉల్లంఘించి ఇటీవల సీసీ రోడ్డుకు కనీసం నాలుగు ఫీట్లు వదిలిపెట్టకుండా ప్రహరీ పిల్లర్‌ను రోడ్డుకు అనుకోని అక్రమంగా ప్రహరీ నిర్మించాడు. ఇదే విషయమై మంగళవారం ఇదే గ్రామానికి చెందిన నేరుడుగొమ్మ సుగుణాకర్‌రావు స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజు యాదవ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రావు మాట్లాడారు. సీసీ రోడ్డును అక్రమంగా కబ్జా చేయడంపై భవిష్యత్‌లో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అక్రమంగా రోడ్డును కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకొని ప్రహరీని వెంటనే తొలగించాలని కోరారు.

ఎంట్రీ ఫీజులు వసూలు చేయట్లేదు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల పరిధి ఇసుక క్వారీలు వెళ్లే మార్గంలో ఇసుక క్వాంట వద్ద, గ్రామ పంచాయతీలో ఇసుక క్వారీల నుంచి ఎటువంటి ఎంట్రీ ఫీజులు వసూలు చేయడం లేదని పేర్కొంటూ గామపంచాయతీ కార్యదర్శి మంగళవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధం లేకున్నా గ్రామ పంచాయితీ పేరుతో ప్రవేశ రుసుము వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఇక్కడకు వచ్చే లారీ డ్రైవర్స్‌లకు ఈ విషయాన్ని తెలియ జేసినట్టు చెప్పారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్‌గా మురళీమోహన్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి భూపాలపల్లి ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా సిలివేరి మురళీమోహన్ మంగళవారం జీఎం కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. గతంలో మురళీమోహన్ శ్రీరాంపూర్ ఏరియాలో సెక్యూరిటీ ఆఫీ సర్‌గా సేవలందించారు. భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న రవికుమార్ శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వెళ్లారు.



క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు సోమవారం గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద మెమొంటో నగదును బహుమతులు అందజేశారు. టోర్నమెంట్‌కు సహకరించిన వారికి క్రీడాకారులు, నిర్వాహకులు ప్రత్యేక కీతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట లక్ష్మీసమ్మయ్య, గ్రామ కార్యదర్శి ఇంద్ర, మాజీ ఉప సర్పంచ్, ఆర్ఎంపీ అశోక్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామాకు బుద్దారం విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు దక్షిణ భారతదేశ డ్రామా ఉత్సవ్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 17,18 తేదీలలో హైద్రాబాద్ ఎస్సిఈఆర్టి గోదావరి భవన్‌లో జరుగనున్న సైన్స్ ఫెస్టివ్‌లో విద్యార్థులు ప్రదర్శించనున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేందుకు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు నాగభవాని(గ్రేడ్ టీచర్), ఉపాధ్యాయులు రవి, విజయలక్ష్మి దయాకర్ రెడ్డి, శ్రీదేవి, కరుణాదేవి, జ్యోతి, వేణు,రవి, పావని లను జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊరుగొండ ఉప్పలయ్య, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు శ్రీలత, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి తదితరులు అభినందించారు.

గుండె పోటుతో చిన్నారి మృతి



మృతిచెందిన చిన్నారి ఉక్కులు(5) (ఫైల్ ఫొటో)

నవతెలంగాణ - టేకుమట్ల

గుండెపోటుతో చిన్నారి మృతిచెందిన సంఘటన టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... పంగిడిపల్లికి చెందిన చెందిన మేడిపల్లి రాజు తన కుటుంబసమేతంగా ప్రస్తుతం జమ్మికుంటలో నివాసం ఉంటున్నాడు. ఉదయం వారి ఇంట్లో ఆనందంగా గడిపిన వారి చిన్నారి ఉక్కులు(5) ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఓ ప్రయివేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా హార్ట్ బీట్ తక్కువగా ఉండడంతో వరంగల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఉక్కులుకు ఫిట్స్, గుండెపోటు వచ్చి మృతిచెందింది. విషయం తెలుసుకున్న పంగిడిపల్లి గ్రామస్తులు, మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



నవతెలంగాణ-భూపాలపల్లి

పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఐడీఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్‌లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సీసీఐ, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సీసీఐ ద్వారా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో 5 పత్తి మిల్లులు ఉన్నాయని, రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలశాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రంలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిపాక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. 'cotally' యాప్‌ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర రూ.7521గా ప్రకటించినట్లు తెలిపారు. యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్యానాయక్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అద్దెభవనాల్లోని గురుకులాలకు అద్దె చెల్లించాలి

- **ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్**





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైన విద్యాసంస్థలలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలోని అద్దెభవనంలో కొనసాగుతున్న తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు యజమాని తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అద్దె భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ గురుకుల పాఠశాల భవనాల యాజమానులు తా ళం తీయడం లేదని, 12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని గురుకులాలు మూసివేస్తున్నామని ప్రకటించారని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గురుకులాల్లో తాళం వేసిన పరిస్థితి ఉందని విద్యా సంస్థలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్స్ బయట వేచి చూస్తున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. దసరా సెలవుల ముగియడంతో పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఒక్కపక్క ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే ఉన్న గురుకులాల సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకుంటే పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు కృషి

నేటి నుంచి ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ

- **జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి**





నవతెలంగాణ-గణపురం

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు కృషి చేస్తున్నామని, జాతీయ పశువ్యాధుల నివారణ పథకం కింద దేశవ్యాప్తంగా ఏటా రెండు సార్లు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ పశు వైద్యశాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏప్రిల్‌లో మొదటి విడత టీకాలు వేసిన అధికారులు మంగళవారం నుంచి రెండో విడత టీకాలకు సిద్ధమయ్యారని తెలిపారు. ఈ ప్రక్రియను బృందాలుగా పశువైద్య సిబ్బంది వచ్చే నెల 14వ తేది వరకు కొనసాగించనున్నట్టు తెలిపారు. ప్రతి పశువుకి టీకా వేసి చెవిపోగు చేస్తారని, ఆ చెవిపోగు నంబర్‌ను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తామన్నారు. 28 పశు వైద్య బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

ఈ వ్యాధి వల్ల పశువుల చికిత్సలకు అయ్యే ఖర్చు కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. పాలిచ్చే పశువుల్లో పాల నాణ్యత, మేకలు గొర్రెల్లో నోటి నుంచి చొంగ కారడం, ఆకలి మందగించడం, నీరసంగా ఉండడం తదితరవి వ్యాధి లక్షణాలు అన్నారు. రైతులందరూ పశువులకు విధిగా టీకాలు వేయించుకోవాలని అన్నారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారులకు పశు పోషకులు సహకరించాలని కోరారు.

గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి : పశువైద్యాధికారి రాజబాబు

మహదేవపూర్ : పశువులలో వచ్చే గాలి కుంటు వ్యాధి నివారణకు రైతులు సకాలంలో టీకాలు వేయించాలని మహదేవపూర్ పశువైద్యాధికారి రాజబాబు తెలిపారు. అక్టోబర్ 15వ తేదీ నుంచి నవంబర్ 15వరకు మహదేవ్‌పూర్ మండలం లోని అన్ని గ్రామాల్లో పశువులకు 5వ విడత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం సూరారం, అన్నారం, బ్రాహ్మణపెల్లి గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాలిచ్చే గేదెలకు, ఆవులకు గాలికుంటు వ్యాధి సోకితే పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. వ్యాధి పీడిత పశువులకు చికిత్సలు చేయించడంపై రైతుల్లో అవగాహన కొరవడిందని అన్నారు. దీంతో పశు సంపదను పోగొట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు గాలికుంటు వ్యాధి సోకిన పశువును సకాలంలో గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. టీకాల కోసం మండలంలో మూడు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నారం సెంటర్ పరిధి గ్రామాలకు చెందిన పాడి రైతులు జెవివో హరినాయక్ 9441596628ను సంప్రదించొచ్చన్నారు. సూరారం సెంటర్ పరిధి వారు ఎల్ఎస్ఏ కళ్యాణ్ కుమార్9100268248, మహదేవపూర్ కేంద్రానికి చెందిన వారు వీఏ నాగభూషణం 9441558754ను సంప్రదించొచ్చని చెప్పానరు. కాగా మంగళవారం అన్నారం 162, సూరారం 249, బ్రాహ్మణపల్లి 215 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. సిబ్బంది లక్ష్మణ్, లావణ్య మరియు గోపాల మిత్ర రాజబాబు, గ్రామ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

నవతెలంగాణ-మహదేవపూర్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్‌లో అక్టోబర్ 15 డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు భౌతిక శాస్త్ర అధ్యాపకులు సిహెచ్ రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఏపీజే అబ్దుల్ కలాం పొఖ్రాన్‌లో అనుపరీక్షలు నిర్వహించి భారతదేశాన్ని అగ్ర రాజ్యాల సరసన నిలబెట్టినట్టు గుర్తు చేశారు. క్షిపణి ప్రయోగాన్ని విజయవంతం చేసి క్షిపణి పితామహునిగా పేరు గాంచాడని ఆయన సేవలు కొనియడారు. టీఆర్‌డిఓ లో ముఖ్య కార్యదర్శిగా, భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించిన మహెూన్నత వ్యక్తిగా పేర్కొన్నారు. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయుడని తెలిపారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, వేముల రమేష్, డాక్టర్ పోరిక రాజు, డాక్టర్ మాధవి, శాఖమూరి రవీందర్, జి రమేష్ ,కే మున్నయ, పరశరాములు, మాధవి, రమ్య, అధ్యాపకేతరులు, తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ మీడియం పాఠశాలలో చోరీ...

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉర్దూ మీడియం పాఠశాలలో సోమవారం రాత్రి దొంగతనం జరిగినట్టు ఆ పాఠశాల హెచ్ఎం ప్రకాష్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పాఠశాల వెళ్లగా చోరీ జరిగినట్టు నాలుగు ఫ్యాన్లు దొంగలించినట్టు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎస్సై పవన్ కుమార్ పోలీసులను పంపించి విచారణ చేపట్టారు. త్వరలో దొంగతనం చేసిన వారిని పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఆయన వెంట కాంప్లెక్స్ హెచ్ఎం బి రాజిరెడ్డి సిబ్బంది ఉన్నారు.

సమాచార హక్కు చట్టం.. వజ్రాయుధం

ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

సమాచార హక్కుచట్టం సామాన్య ప్రజలకు వజ్రాయుధం లాంటిదని ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం ,యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుని 20 సంవత్సరాల అడుగుపెడుతున్న నేపథ్యంలో కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పెట్టాలని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా అధికారులు పనులు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టాన్ని, గత ప్రభుత్వంలో కమిషన్ నియమించి తూతూ మంత్రంగా నిర్వర్తించారని ఆరోపించారు. సమాచార హక్కు చట్టం కార్యకర్తలు అర్జీ పెట్టుకున్న జాప్యం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సమాచార కమిషనర్ను నియమించాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ,పదవ తరగతి పుస్తకంలో సమాచార హక్కు చట్టాన్ని, పాఠ్య అంశాలలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం విజయందర్ కాశబోయిన ,రమేష్ పసరగొండ,రాజేందర్ ,రాజు గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్ మాజీ సర్పంచ్ వీరన్న ,రాజు రాజయ్య జంపయ్య రాకేష్ రమేష్ సురేష్ పాల్గొన్నారు.

'దుండగులను కఠినంగా శిక్షించాలి'

నవతెలంగాణ-చిట్యాల

సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల పెన్నిధి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుగేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా దేశాయిపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని దుండగులను గుర్తించి శిక్షించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్కోండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్, మండల సహాయ కార్యదర్శి తిరుపతి, ఆనందం, నాయకులు సమ్మయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు రమేష్ పాల్గొన్నారు.



బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- **జిల్లా సంక్షేమ అధికారి కె చిన్నయ్య**

నవతెలంగాణ-భూపాలపల్లి

బాలికలు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందరేగా బేటి బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యూఓ మాట్లాడుతూ ఆడపిల్లలపై ఉండే వివక్షత హింస బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని అన్నారు. మహిళలు నేడు పురుషులకు సమానంగా రాణిస్తున్నారని చెప్పారు. ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురి చేయొద్దని తెలిపారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకంను ఉపయోగించుకోవాలని చెప్పారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే 1098 నెంబర్‌ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అనూష, అకౌంటెంట్ సురేష్, సూపర్వైజర్స్ అరుణ, రజిత, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి, కేస్ వర్కర్స్ కళావతి, సాయిరాం అంగన్‌వాడీ టీచర్ వసంత, తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు అనుగుణంగా గ్రంథాలయాన్ని నిర్వహించాలి : అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పాఠకులకు అనుగుణంగా గ్రంథాలయాన్ని ఉంచాలని జయశంకర్ భూ పాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని అడిషనల్ కలెక్టర్ఆ కస్మిక తనిఖీ చేశారు. ఈ సందరేగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ... పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉం డేలా అమర్చాలని, పాఠకులు కోరిన పుస్తకాలు, మ్యాగ్జిన్స్, దినపత్రికలు సమకూర్చాలని, గ్రంథాలయాలు మనుగడకు కొత్త సభ్యులు చేర్పించుటకు తగు చర్య తీసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి తో గ్రంథాలయ పన్ను వసూలు చేయాలని, అద్దె భవనాలలొ కొనసాగుతున్నా గ్రంథాలయాలను ఉచిత భవనాలలోకి మార్చే చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రం లో నూతనంగా నిర్మాణంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని సందర్శించి భవన నిర్మాణం పనులు వేగవంతం చేసి భవనం పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి టి శ్రీలత, గ్రంథాలయ సిబ్బంది టీ. చంద్రమౌళి,శారద, పి రవీందర్, బి.రాకేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం : డీఎస్పీ సంపత్ రావు



నవతెలంగాణ-చిట్యాల

ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 20 నిఘా నేత్రాలను స్థానిక సీఐ ఎస్ఐలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అలజడులు సృష్టించేందుకు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతూ సమాజంలో దోపిడి దొంగతనాలకు పాల్పడుతున్న వారికి నిఘా నేత్రాలు చెంప పెట్టని అ న్నారు. గ్రామాల్లో చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్న వారిని నిఘా నేత్రా లు బంధిస్తాయని తెలిపారు. పోలీసులు లేకుండా నిఘా నేత్రాలు వాటి కెమె రాలు బంధిస్తాయన్నారు. దీంతో పోలీసులకు గ్రామంలో ఏదైనా సంఘటన జరి గితే కేసులను ఛేదించేందుకు సులభతరం అవుతుందన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రవణ్ కుమార్, ప్రొవిషనల్ ఎస్సైలు మహేష్, రాజశేఖర్ పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృత్యువాత



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన కర్రె కొమురయ్య పాడి గేదె మోరంచ వాగు వద్ద మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో మంగళవారం మృత్యువాతపడింది. బాధితుడు కొమురయ్య తెలిపిన కథనం ప్రకారం రోజువారీగా పాడి గేదె మేతకు వెళ్ళిందన్నారు. మేత మేసుకటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు తీగ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బోరుమన్నాడు. పాడి గేదె విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని ప్రైవేట్ లెక్చరర్‌ల ర్యాలీ

నవతెలంగాణ-జనగామ



డిగ్రీ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నిరసన ర్యాలీని చేపట్టారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయా ప్రైవేట్ కళాశాలల్లో నుండి ఆర్టీసీచౌరస్తా వరకు అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు పలువురు మాట్లాడుతూ వారు మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగామారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధ్యాపకులు, సిబ్బందికి వేతనాలు ఇవ్వలేక బిల్డింగ్ అద్దెలు చెల్లించలేక అప్పులు తీసుకోవచ్చి వాటికి వడ్డీలు కట్టలేకపోతునామన్నారు. తప్పని పరిస్థితుల్లో కళాశాలలు మూసివేసి రొడ్డెక్కెలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు మల్లికార్జున్ రెడ్డి, కెంగర్ల రాజు, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ కౌన్సిలింగ్

- 197 మందికి జాయినింగ్ ఆర్డర్స్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. 2024 డిఎస్సీద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌ను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా విద్యాశాఖఅధికారితో కలిసి పరిశీలించారు. కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు అదనపుకలెక్టర్ అభినందనలు తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం జిల్లా వ్యాప్తంగా మొత్తం 197మంది ఉపాధ్యాయులకు జాయినింగ్ ఆర్డర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఉప విద్యాశాఖ అధికారి శ్రీధర్, విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, గౌసియా బేగం, రామరాజు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

17న కలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈనెల 17న మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. ఈనెల 17వ తేదీ ఉదయం 11గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి కార్యక్రమం లో అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రారంభమైన దుర్గమ్మ పండుగ జాతర

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో 15,16, 17తేదీల్లో నిర్వహించు దుర్గమ్మ పండుగ జాతర మంగళవారంతో మొదలైంది. దుర్గమ్మ పండుగ జరుగుతున్న సందర్భంగా సోమవారం ఎల్లమ్మ కళ్యాణం పురస్కరించుకొని సాంప్రదాయం ప్రకారం గౌడ పెద్ద ఇండ్ల నుండి ఘటంకుండను జమ్మిడిక మోతలు, డప్పుదరువులు, శివసత్తులశిగాల పునాకలతో ఎల్లమ్మ ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలో పట్నాలు వేసి దుర్గమ్మకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. దుర్గమ్మ పండుగ జాతరను పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డితో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్

నవతెలంగాణ-నర్మెట్ట



జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శిగా వలబోజు శ్రీనివాస్‌ని ఏకగ్రీవంగా నియమితుల య్యారు. కాగా శ్రీనివాస్‌ను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, నర్మెట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, మండల నాయకులు గొల్లపల్లి బాలచందర్ గౌడ్, తీగుళ్ల భూపతిరెడ్డి తదితర నాయకులు అభినందించారు.

పశువులకు టీకాలు విధిగా వేయించాలి

నవతెలంగాణ-నర్మెట్ట



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని డాక్టర్ నేహా అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పలగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో 200 పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సుభద్ర, శివ్వరాజు, అనిల్, పవన్, సిబ్బంది పాల్గొన్నారు.

పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలోఅమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేకపూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ, మంగ్యా నాయక్, ఆలయ పూజారి గౌతమ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి తొర్రూరు పట్టణ కేంద్రంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో స్టేజ్‌కూలి గాయాలు కాగా చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు ఆమెను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి యువకుడు మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



ప్రేమ విఫలమైనందుకు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని అమ్మపురం శివారు పిట్టలగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ నగేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అమ్మపురం శివారు పిట్టలగూడెంకు చెందిన గుజరాతి లక్ష్మయ్య (20) అనే యువకుడు తమ సమీప బంధువుల అమ్మాయిని రెండేళ్లుగా ప్రేమిస్తుండగా ఆ అమ్మాయి తిరస్కరించడంతో మనస్థాపం చెంది పిట్టల గూడెం కెనాల్ వద్ద మోనోఫాస్ క్రిమి సంహారక మందుసేవించి ఆత్మయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన సమీపంలోని వారు హుటాహుటిన జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి తండ్రి గుజరాతి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ప్రేమ విఫలమైనందునే లక్ష్మయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాని ఎస్ఐ తెలిపారు.

ఘనంగా అష్టదళ పాద పద్మారాధన

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ మండలం బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళ వారం భక్తి శ్రద్ధలతో అష్టదళ పాద పద్మారాధన వేద పండితుల వేదమంత్రోచ్చ రణలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థాన మాజీ చైర్మన్, శాశ్వతదాత, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, జూనియర్ అసిస్టెంట్‌మోహన్, అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ విస్మరించడం సరికాదు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రారంభించిన ఐకేపీ ధాన్యం కొనుగోలు సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఫోటో పెట్టకుండా వారికి నచ్చిన విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకోవడం విడ్డూరంగా ఉంది బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అన్నారు. అధికారులే ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

ఎల్లమ్మగడ్డతండాను జీపీగా ప్రకటించాలని సీతక్కకు వినతి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి మండలంలోని ఎల్లమ్మగడ్డ తండాను గ్రామపంచాయతీగా ప్రకటించాలని ఎల్లమ్మగడ్డ తండా గిరిజనులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో మంత్రి ధనసరి సీతక్కను కలిసిన గిరిజనులు మాట్లాడుతూ ఎల్లమ్మ గడ్డతండాను గ్రామ పంచాయతీగా ప్రకటించాల్సి ఉండగా గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎల్లమ్మగడ్డ తండాను ఉమ్మడి బమ్మెర గ్రామపంచాయతీ నుండి విడదీసి సంబంధంలేని అయ్యంగారి పల్లిలో విలీనం చేశారని తెలిపారు. ప్రత్యేక గ్రామపంచాయతీగా ఎల్లమ్మ గడ్డ తండాకు అవకాశం ఉందని వివరించారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన గత ప్రభుత్వం కేవలం ఎల్లమ్మగడ్డతండా గిరిజన కోట్లతోటే అయంగారిపల్లిని గ్రామపంచాయతీగా ప్రకటించారని తెలిపారు. ఎల్లమ్మ గడ్డ తండాను గ్రామ పంచాయతీగా ప్రకటించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం నాయకులు బానోతు రమేష్ నాయక్ కోరారు.

ఈ కార్యక్రమంలో చిన్న రమేష్, రాజ్ కుమార్, రజనీకాంత్, బొజ్జ, శ్రీను, లూనావత్ సురేష్, సునీల్, చలపతి, శ్రీను తోపాటు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలి : వరంగల్ సీపీ





నవతెలంగాణ-దామెర

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు నిజాయితీతో సేవలందించాలని వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్‌స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ కమిషనర్ మంగళవారం దామెర పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు అధికారులు పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ ముందుగా స్టేషన్ విధులు నిర్వహించే సిబ్బంది కిట్స్, ఆర్టికల్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను సీసీకెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న తీవ్రమైన నేరాల సిడిలు, ఫైల్స్‌ను సిరాష్ఠిచోరీలు, ఐటీ కేసులు, ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అలసత్వం వహిస్తేసహించేది లేదని ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని నిజాయితీతో పని చేస్తూ ప్రజలకు సేవలు అందించాలని పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని కష్టాల్లో ఉండి పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు స్వాంతన చేకూర్చాలని ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని కమిషనర్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.

అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, ఎస్ఐ కొంక అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి వీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని రమ్యకు విఆర్‌ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే నియోజకవర్గంలోని రాయపర్తి మండలం బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన బాలే రమ్య ఎంబీబీఎస్ సీటు సాధించడంతో విఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి యాకయ్యగౌడ్ రమ్యతో పాటు కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ లు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు విఆర్ ఫౌండేషన్ అండగా నిలవడం అభినందనీయమన్నారు. విద్యకు పేదరికం అడ్డు కాదని, పట్టుదలతో ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు రమ్య ఆదర్శమన్నారు. ఎంబీబీఎస్ సీటు సాధించడంలో ప్రతిభను కనబరిచిన రమ్య ఎంబిబిఎస్ కోర్సును పూర్తి చేసుకుని ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ఆకాంక్షించారు. ఉన్నత శిఖరాలకు ఎదిగి పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు. రమ్య స్ఫూర్తిగా విద్యార్థులు విద్యలో రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్, గడ్డం యాకసోమయ్య, ముత్తారం మాజీ ఎంపిటిసి బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, యాదవ సంఘం నాయకులు సలేంద్ర శ్రీనివాస్, బురహాన్ పల్లి మాజీ ఎంపీటీసీ బిజ్జల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం : ఎంఈఓ



సమాజంలో పేదలతో పాటు విద్యార్థిని, విద్యార్థులకు అండగా ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా విఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో వీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాకయ్య గౌడ్, పాఠశాల హెచ్ఎం పాయం శోభారాణి లతో కలిసి విద్యార్థులకు ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, అన్నా వద్దుల నరసింహమూర్తి, అశోక్, బైకానీ వెంకటయ్య, కూటికంటి సోమయ్య, తమ్మి మధు, మరియజెతత, శోభ, రవి సోంమల్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌ను మంగళవారం కలెక్టరేట్‌లో మార్కెట్ చైర్మన్ శివరాజ్‌యాదవ్ డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు చెంచారవు శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

సీఎంకప్ ర్యాలీలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న %జనీ జబజూ% - 2024 లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు క్రీడా కారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహిస్తున్నందున అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల16 వ తేదీన హన్మకొండ జిల్లా నుండి జనగామ జిల్లాలోకి క్రీడాజ్యోతి ర్యాలీ ప్రవేశిస్తుందని, అదే రోజు సాయంత్రం 4గం.లకు యశ్వంతాపూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఎల్లమ్మగుడి నుండి జనగామ చౌరస్తా వరకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించ బడుతున్నందున జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కోరారు.

ట్రాన్స్ కో డీఈఈగా రాంబాబు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ స్టేషన్ ఘనపూర్ నూతన డీఈఈగా వై. రాంబాబు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సహకారం అవసరమని కోరారు. ముఖ్యంగా రైతులు, వినియోగదారులకు విద్యుత్తు సంబధిత మెరుగైన సేవలు అందించాలదే తన లక్ష్యమని పేర్కొన్నారు. కింది స్థాయి అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

ఉపాధ్యాయులు తమ ఓటును విధిగా నమోదు చేసుకోవాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓటరు నమోదు కార్యక్రమం పీఆర్టీయూ టీఎస్ ధర్మసాగర్ మండల శాఖ ఆధ్వర్యంలో బాలుర బాలికల జడ్పీహెచ్ఎస్ ధర్మసాగర్ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహా అధ్యక్షులు రాఘోత్తం రెడ్డి, రమేష్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పి సరస్వతి,మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జాన్ సింగ్,మహిళా ఉపాధ్యక్షురాలు తులసి, ఖాజీపేట అధ్యక్షులు మాలకొండారెడ్డి, ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : పిఆర్టీయూ-టిఎస్ వేలేరు మండల అధ్యక్షులు రొండ్ల భానుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ వేలేరులో నల్గొండ -ఖమ్మం- వరంగల్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా 12 మంది ఉపాధ్యాయులకు ఓటు నమోదు కార్యక్రమంలో దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి .రాజన్న, ఎంఈవో ఎం.చంద్రమౌళి, పంతంగి సమ్మయ్య , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వీరయ్య, ఎస్ ప్రవీణ్, బి.దయాకర్, కార్యదర్శి ఎస్.మహేశ్వర్, మండల మహిళా ఉపాధ్యక్షులు ఎస్.సుజాత వేలేరు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇతర మండల బాధ్యులు పాల్గొన్నారు.

పెద్దకోడపాకకు చెందిన వ్యక్తి ఫోన్ హ్యాక్

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు

నవతెలంగాణ-శాయంపేట

సైబర్ నేరస్తులు పంపించిన లింకును స్మార్ట్ ఫోన్‌లో పిల్లలు ఆడుకుంటూ లింక్ ఓపెన్ చేయడంతో ఫోన్ హ్యాక్ కు గురైంది. అదే నెంబర్‌పై వాట్సాప్ గ్రూపుల్లో ఎస్‌బీఐ లింకులు పంపించడంతో అప్రమత్తమైన మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన సాధు శ్రీనివాస్ మిత్రులకు తన ఫోన్ హ్యాక్ గురించి సమాచారం అందించారు. ఇదే విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు బ్యాంకులో సమాచారం తెలియపరచాలని ఆదేశించడంతో పరకాల ఎస్‌బిఐలో ఫోన్ హ్యాక్ సమాచారం అందించినట్లు తెలిపారు. సైబర్ నేరస్తులు పంపిన ఎస్‌బీఐ లింకును ఓపెన్‌చేసి మోసపోవద్దని శ్రీనివాస్ కోరారు. ఫోన్ హ్యాక్ సమాచారాన్ని తన మిత్రులందరికీ తెలియపరచానని, సైబర్ నేరస్తులు పంపిన ఎస్బిఐ లింకులను ఓపెన్ చేయవద్దని చెప్పినట్లు తెలిపారు.

రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతులకు నూతన పాలక వర్గం అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి మునిగెల రమేష్ ఆకాంక్షించారు. డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డిని మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మండలంలోని ఇప్పగూడెం రెవెన్యూ పరిధిలో రంగరాయిగూడెం గ్రామానికి అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. రైతులు పండించిన ప్రతీపంట మార్కెట్‌కు వచ్చే విధంగా చూస్తూనే, చిల్లర కాంటాలను అరికట్టాలన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని, సరైన గిట్టుబాటు ధరను కల్పించే విధంగా ప్రయత్నం చేస్తూ, రైతుల పక్షపాతిగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇప్పగూడెం గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, నాయకులు ములుకుంట్ల రాజు, పొలాసు పరమేశ్, తొడెంగల ఐలయ్య, లింగబోయినరాజు, పొలాసు సాంబయ్య, దాసరి కొమురయ్య, ముప్పిడి గంగయ్య, కుర్ర నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కడుపులో నుంచి 5 కిలోల కణితిని వెలికి తీసిన డాక్టర్ రాజమౌళి

నవతెలంగాణ-జనగామ



అరుదైన శస్త్ర చికిత్స చేసి కడుపులో నుంచి 5కిలో కణితిని వెలికి తీసి రోగిని డాక్టర్ రాజమౌళి క్షేమంగా రక్షించారు. ఈ శస్త్ర చికిత్స జనగామ పట్టణంలోని రవళి నర్సింగ్‌హోమ్‌లో మంగళవారం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా కొడకండ్ల మండలం, మొండ్రాయి గ్రామానికి చెందిన ఇటుకల తబిత అనే 47 ఏళ్ల మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. రవళి నర్సింగ్ హోమ్ హాస్పిటల్‌కి వచ్చి డాక్టర్ రాజమౌళి సంప్రదించగా అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్ చూసి ఇన్వెస్టిగేషన్, స్కానింగ్, ఎక్స్రే పరీక్షలు చేయించారు, కడుపులో కణతి ఉన్నదని పేషెంట్ బంధువులకు చెప్పారు. దీంతో శస్త్రచికిత్స నిర్వహించి కడుపులో నుంచి కణితిని తొలగించాలని డాక్టర్‌ను రోగి బంధువులు కోరారు. దీంతో మంగళవారం పట్టణం లోని రవళి నర్సింగ్ హోమ్‌లో సీనియర్ సర్జన్ డాక్టర్ రాజమౌళి, అనస్తీషియా డాక్టర్ రఘు, ఆస్పత్రి సిబ్బంది శస్త్ర చికిత్స నిర్వహించి కడుపులో ఉన్న కణితి బయటికి తీశారు. దాదాపు 5.100 కిలోల బరువు ఉందని డాక్టర్ ఈ సందర్భంగా వివరించారు. కడుపులో నుండి కనితిని తీసివేసి పేషెంట్ ను రక్షించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవళి నర్సింగ్ హెూమ్ సిబ్బంది, అసిస్టెంట్స్, మోర్తాల ప్రభాకర్, అల్లిసేరి శ్రీనువాస్, అల్వాల రమేష్, కుంట మల్లేష్, సిస్టర్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరకు భుజేందర్

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరకు మండలంలోని బమ్మెరకు చెందిన శ్రీ పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ కు అవకాశం కల్పిస్తూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా భుజేందర్ మాట్లాడుతూ అక్టోబర్ 19,20వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ లోని తాడేపల్లిగూడెంలో అంతర్జాతీయ సాహిత్యసంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 24 గంటలు ఏకధాటిగా జరిగే సాహిత్య కళాజాతరకు ఆహ్వానం అందిందని తెలిపారు.ప్రపంచస్థాయి సాహిత్య కళాజాతరకు ఆహ్వానం అందినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరకు ఎంపిక కావడం బొమ్మరకు ప్రత్యేకగుర్తింపు దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ తెలుగు సాహితీ కళాజాతరకు మాన్యపు భుజేందర్ ఎంపిక కావడం పట్ల కవులు సాహితీవేత్తలు అభినందిస్తూ, హర్షం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తుల గడువు ఈనెల 29 వరకు పొడిగించినట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డాక్టర్ బి.విక్రమ్‌కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన /చివరి సంవత్సరం చదువుతున్న) వారినుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్‌కొరియా, తదితర దేశాల్లో ఉన్నత చదువు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రతిభను వెలికి తీసేందుకే కళాఉత్సవ్ పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యార్థుల్లోని వివిధ కళా నైపుణ్యాల ప్రతిభను తెలుసుకోవడానికి, వారిని ప్రోత్సహించేందుకు కళా ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాము తెలిపారు. ఎన్సీఈఆర్టీ (ఢిల్లీ), రాష్ట్ర విద్యా శాఖ, సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో 'కళా ఉత్సవ్-2024' వేదికగా జిల్లా స్థాయిలో ఈ నెల 17,18 తేదిల్లో జనగాం లోని ఏకశిలా బీఈడీ కాలేజీలో ఈ కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వర సంగీతం (గానం), వాయిద్య సంగీతం, నత్యం, థియేటర్ (నాటకం), దశ్యకళ, సాంప్రదాయక కథలు చెప్పడం వంటి 6 అంశాలపై కళా ఉత్సవ్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఉప అంశాలుగా జానపద, గిరిజన, సాంప్రదాయ, దేశభక్తి, ఆధ్యాత్మిక, డోల్, డోలక్, డ్రాయింగ్,పెయింటింగ్, ఏకపాత్రాభినయం లాంటి ఇతర ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో 9 నుంచి ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఈ నెలాఖరులో రాష్ట్ర స్థాయి పోటీలు, నవంబర్ లో జాతీయ స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఉంటాయని వెల్లడించారు.

నేడు సీఎంకప్ టార్చ్ ర్యాలీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎంకప్-2024 టార్చ్‌ర్యాలీ నేడు హనుమకొండ చేరుకుంటుందని జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం హనుమకొండ వేయి స్తంభాలగుడి నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం హనుమకొండలో జరిగే ర్యాలీ లో జిల్లా ప్రజలు, ఆసక్తి గల అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం అక్టోబర్ 16, 2024 www.navatelangana.com

ప్రగతిశీల శక్తులు ఏకం కావడమే సాయిబాబాకి ఘన నివాళి

నల్లు సుధాకర్ రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-కురవి

ప్రశ్నించే, ప్రగతిశీల శక్తులు ఏకమై, ఫాసిస్ట్ శక్తులపై పోరాటాలు కొనసాగించడమే ప్రొఫెసర్ సాయిబాబా ఘన నివాళి అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సీపీఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు. ఈసందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాసిస్ట్ శక్తుల బరితెగింపు చర్యలను ధీటుగా ఎదుర్కోవడానికి ప్రజాస్వామిక వాదులు ప్రొఫెసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తితో ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, గ్రామ కార్యదర్శి తురక రమేష్, దూది కట్ల సారయ్య, బొల్లం అనిల్, విజయ్, బాదావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవంబర్ 5న చలో ఖమ్మం కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-కురవి



ప్రజా ఉద్యమాల రథ సారధి గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు అమరజీవి కామ్రేడ్ గుగులోత్ ధర్మనాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం నవంబర్ 5, 6న ఖమ్మంలోని భక్త కళా క్షేత్రంలో జరుగుతుందని వేలాది మంది హాజరుకావాలని తెలంగాణ రాష్ట్రఫైనాన్స్ కమిషనర్ మెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్ నాయక్‌లు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గుగులోత్ ధర్మానాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాటు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు కలిగిన ప్రజానాయకుడని, విద్యార్థి దశలోనే వామపక్ష భావాలపై ఆకర్షితుడై మార్క్సిస్ట్ పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా గిరిజన ఉద్యమాల రథసారథి అయిన అమరజీవి గుగులోధర్మనాయక్ ప్రథమ వర్ధంతి నిర్వహిస్తున్నామని అందులో భాగంగా రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నామని, గిరిజన నాయకులు వామపక్ష పార్టీల నాయకులు, ఉద్యమకారులు, మేధావులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు బానోతు దేవానాయక్, ఉపాధ్యక్షులు బానోతు కిషన్‌నాయక్, గిరిజనసంఘం నాయకులు లింగానాయక్, నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాలోతు హరిలాల్‌నాయక్, నాయకులు, లక్ష్మణ్‌నాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ వర్కర్ మృతి

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని చోక్ల తండాకు చెందిన అంగన్‌వాడీ ఆయమ్మ గుగులోతు కాంతి (52) సోమవారం గుండె పోటుతో మృతి చెందింది. ఆమె మృతి పట్ల పలువురు అంగన్ వాడీటీచర్లు, ఆయమ్మలు, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలకు ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

ఐసీడీఎస్ నుండి రూ:పదివేల ఆర్థిక సాయం

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని చోక్లతండాకు చెందిన అంగన్‌వాడీ ఆయమ్మ గూగులోతు కాంతి అకాల మరణం చెందారు. ఆమె మృతి చెందినట్లు తెలియగానే మరిపెడ ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సీడీపీవో ఎం.ఎల్లమ్మ తన సిబ్బందితో వెళ్లి కాంతి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి కుటుంబానికి ఐసీడీఎస్ అండగా ఉంటుందని తెలిపారు. దహనసంస్కార కార్యక్రమాల ఖర్చుల కొరకు ప్రాజెక్టు అధికారి సీడీపీవో ఎల్లమ్మ ఐసీడీఎస్ నుండి రూ.పదివేలు కాంతి యొక్క కుమారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సంపూర్ణ, ఉమా, పుష్ప, కలమ్మ, జ్యోతి, పుల్లమ్మ టీచర్లు ఆయమ్మలు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా..!

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



తొర్రూరు మండలం మడిపల్లి శివారు ఆకేర వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుంది. మంగళవారం ఉదయం ఆకేరు వాగు ప్రవేశిస్తున్న నీటిలోంచి ఇసుకను తోడేస్తున్నారు. ఇసుక రవాణా తొర్రూర్ అధికారుల కనుసనల్లో జరుగుతుందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ట్రాక్టర్లలో ఓవర్ లోడ్‌తో ఇసుక తరలింపు చేస్తున్నారు. ట్రాక్టర్ల అతివేగంతో ప్రయాణికులు తీవ్ర భయంలో ఉన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండాఉన్నతాధికారులు బాధ్యత వహించాలని ప్రయాణికులు అంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుందన్న ఆరోపణలు వినపడుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు మౌనం వహిస్తున్నారు.

పంటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల:



ప్రస్తుతం మిర్చి పంటలలో పైముడుత, క్రింది ముడత, నల్లి సమస్యలు ఉన్నాయని వీటి నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు అవలంభించాలని మానుకోట డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కోట్యానాయక్ తండ, ముత్తితండా గ్రామాలలో మంగళవారం ఏవో కె.రామారావు, ఎఈ వో పూజీత లతో కలిసి క్షేత్ర స్థాయిలో ప్రత్తి, మిర్చీ తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముడత నివారణకు జిగురు పూసిన పసుపు రంగు, నీలిరంగు, తెల్ల రంగు అట్టాలను ఎకరానికి 30 చొప్పున అమర్చు కోవాలని, పై ముడుత నివారణకు ఫిప్రోనిల్ ఒక లీటర్ నీటికి 2 మి.లీటర్, పై ముడుత, క్రింద ముడుత ఉన్నట్లయితే డైఫెన్ థయరాక్ 2 గ్రాములు, ఒక లీటర్ నీటికి పిచికారీ చేయాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులను అతిగా వాడవద్దని, వ్యవసాయ అధికారుల సిఫారసు ల మేరకు మందులను వాడి పంటలకు అధిక దిగుబడులు సాధించాలని రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జాకీ రాజు మెమోరియల్ 32వ వార్షికోత్సవ క్రీడలను జయప్రదం చేయాలి

కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల:

శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 18వ తేదీ నుండి 20 వరకు నిర్వహించనున్న నాలుగు జిల్లాల గ్రామీణ స్థాయి క్రీడలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలను జయప్రదం చేయాలని బంజార యువజన సేవా సంఘం వ్యవస్థాపకులు భూక్య కస్నానాయక్ కోరారు. మండలంలోని పూసల తండా గ్రామంలో మంగళవారం వార్షికోత్సవ క్రీడలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వెంకటేశ్వర మిని స్టేడియం లో జరిగే మానుకోట, ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కబడ్డీ పోటీలకు రూ.500 ఎంట్రీ ఫీజు కాగా, మొదటి బహుమతి రూ.20 వేలు,రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ.5 వేలు, డ్యాన్స్ బేబి డ్యాన్స్‌లకు ఎంట్రీ ఫీజు రూ.200 కాగా, మొదటి బహుమతి రూ.5 వేలు,రెండవ బహుమతి రూ.3 వేలు, మూడవ బహుమతి రూ.2 వేలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి గల క్రీడా కారులు ఈనెల 17 తేదీ లోగా టీం పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మాళోత్ శాంతి కుమార్: 9492064002, భూక్య రమేష్:9010943242 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరు నాయక్, అడ్వకేట్ హరినాయక్, సభ్యులు బి.మల్లిబాబు, భూక్య రాంసింగ్, మాలోతు శాంతికుమార్, బాధావత్ చిన్న నాయక్, అశోక్, చిరంజీవి, రమేష్, చిన్ని, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



ధ్వజ స్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి హజరుకానున్న ఎంపీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-గార్ల:



నేడు(బుధవారం) మండల పరిధిలోని మర్రిగూడెంలో ఉన్న శ్రీవేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నిర్వహిస్తున్న ధ్వజ స్తంభం ప్రతి ష్ఠాపన కార్యక్రమానికి అతిధులుగా మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు హజరు కానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి



సాధుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కంకర మిల్ తండా శాఖ నాలుగవ మహాసభ వాంకుడోతు రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా సాధుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కులాల మధ్య మతాల మధ్య చిచ్చు రేపుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా చేయడం జరిగిందని, తక్షణమే వాటిని విరమించుకోవాలన్నారు రైతు చట్టాలను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి అనేక వాగ్దానాలు చేయడం జరిగిందని, వాటితోపాటు ఆరు గ్యారెంటీల నినాదంతో ప్రజల్లోకి వెళ్లడం, వాటిని నమ్మి పది సంవత్సరాలు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వెనుకకు నెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక కేవలం రెండు గ్యారెంటీలను మాత్రమే అమలు చేయడం జరిగిందన్నారు మిగతా నాలుగు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య మాట్లాడుతూ పట్టణంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సుమారు 15 16 కాలనీలు నిర్మించి 3000 మందికి ఇళ్ల స్థలాలు పంచిన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీదని, స్థానిక సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో ముందుంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి సీతారాంనాయక్, కుమ్మరికుంట్ల నాగన్న బానోతు వీరునాయక్, పాక దర్గయ్య, బానోతు కిరణ్, భూపాల్, వీరన్న, రాంబాబు, పద్మ, శ్రీను, భవాని, శంకర్, మురుగన్, ఈశ్వర్ కిషోర్, పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత ఉద్యమించాలి..

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు ఐక్య ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం మానుకోట పట్టణంలోని 15వ వార్డులో గల బీటీఆర్‌నగర్ కాలనీలో సీపీఐ(ఎం) 9వ శాఖ మహాసభ రాపోలు ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈమహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు పెరిగాయని, కార్పొరేట్ సంస్థలు మొత్తం ప్రైవేట్ పరం చేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతుందన్నారు, దేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని విభజించి పాలిస్తోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, యువతను మోసం చేస్తుందన్నారు. కొత్తగా ఉద్యోగాలు ఎవరికి ఇవ్వకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ దేశంలోని యువతను మభ్యపెడుతుందన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను తప్పకుండా అమలు చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసిన ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.



ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ నిర్మాణ బాధ్యులు రావుల రాజు, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, హేమానాయక్, మాజీ కార్యదర్శి భద్రాద్రి, పుష్ప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు,

నూతన కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం సీపీఐ(ఎం) పార్టీ శాఖ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా రాపోలు మల్లేష్, సహాయ కార్యదర్శిగా జోకర్ నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రారంభానికి ముందు సీపీఐ(ఎం) పార్టీ అరుణ పతాకాన్ని సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు రాపోలు ఐలయ్య జెండా ఆవిష్కరణ చేశారు.

ముదిరాజ్‌లకు ప్రభుత్వం సబ్సీడీలు అందించాలి..



దశాబ్దాల కాలంగా ముదిరాజ్‌ల కు అన్యాయం..

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన మొదలు పెట్టినందున రాష్ట్రంలోని ముదిరా జ్‌లందరూ తమ పేర్లను విధిగా నమోదు చేయిం చుకోవాలని, పేరు చివరన ముదిరాజ్ అని పదం చేర్చి ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని అర్అండ్ బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయడం సాహసోపేతం, శుభపరిణామమని దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు దశాబ్దాల కాలంగా అన్యాయం జరుగుతుందన్నారు. జనాభాకు అనుగుణంగా పదవులు రాకా పార్టీ పరమైన, ప్రజా ప్రాతినిధ్యం వహించే పదవులు పొందక ముదిరాజ్‌లు రోజురోజుకు ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. జనాభా సేకరణలో అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు గ్రామ స్థాయి వరకు కుల గణనలో పాల్గొని ముదిరాజ్‌లలో చైతన్యం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌ల సంఖ్య బయటికొచ్చే విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండలాల కార్యవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ లు చేపట్టే వృత్తికి సంబంధించింది స్పష్టంగా మత్స్యకారులుగా నమోదు చేయించుకొని రాష్టంలో ముదిరాజ్‌ల మత్స్యకార్మిక సంఖ్య చూపించే విధంగా ముదిరాజ్‌లు కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు. కుల గణనలో మత్స్య వృత్తిని ముదిరాజ్‌లు ప్రత్యేకంగా రాయించుకోవల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాష్టంలో 5 వేల పైచిలుకు ఉన్న మత్స్య పారిశ్రామిక సంఘాలలో 4500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అధ్యక్షులు ఉన్నారని, మత్స్య కార్మికులలో 90 శాతం ముదిరాజ్‌లే ఉన్నందున బీసీ గణన ముందు, గణన తర్వాతనైనా సంఖ్యకు అనుగుణంగా ముదిరాజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్య వృత్తి చేపట్టిన వారికి అనేక సబ్సీడీలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సబ్సీడీలు అందించాలని కోరారు. ముదిరాజ్ లు బీసీ-డీలో ఉండటం వలన ఉద్యోగ, విద్య పరంగా దూరంగా ఉండి విద్య, ఉద్యోగాలకు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బీసీ కమిషన్ ముదిరాజ్ లను బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చీఫ్, ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, పెద్ది సైదులు ముదిరాజ్, మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్ ముదిరాజ్, దంతాలపల్లి కార్యదర్శి సాడు రాములు ముదిరాజ్, జిల్లా ప్రమోటర్ చెన్నబోయిన అంజనేయులు ముదిరాజ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గంగరబోయిన రమేష్ ముదిరాజ్, మారబోయిన కేశవ్ ముదిరాజ్, గొడుగు వెంకన్న ముదిరాజ్, ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్

మృతి చెందిన రవితేజ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



మృతి చెందిన కుటుంబాన్ని పరా మర్శించి కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు పెరుమాండ్ల శ్రీనివాస్ కుమారుడు అయిన పెరుమాండ్ల రవితేజ మృతిచెందగా ఆయన పార్థవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుని కుమారుడు రవితేజ మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ నవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నాయని సత్యపాల్ రెడ్డి, గుగులోతు బాలాజీనాయక్, కాసం లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, గ్రామ నాయకులు జేల్లా వెంకటేష్, పెరుమాండ్ల మల్లేశం పెరుమాండ్ల శంకర్, చినబోయిన శ్రీనివాస్, రాజు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

యువకుడు రవితేజ మృతి బాధాకరం

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదెల యాదవ రెడ్డి

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో పెరుమాండ్ల రవితేజ మృతి చెందడం ఎంతో బాధాకరమని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏదెల్ల యాదవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన పార్థవదహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమళ్ళ శ్రీనివాస్ కుమారుడు అయిన రవితేజ మృతి చెందడం ఎంతో బాధకరమైన విషయమన్నారు ఆకుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్‌తో పాటు జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు

వీధి కుక్కల స్వైర విహారం,..!

ఒకేరోజు ఆరుగురిని గాయపరిచిన వైనం..

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో ఒకరోజు వీధి కుక్కలు ఆరుగురిని కాటేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన వీరిలో ఇద్దరు చిన్న పిల్లలు నలుగురు పెద్దవారు ఉన్నారు. వీరంతా వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడంతో హాస్పిటల్ సిబ్బంది యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఇంజక్షన్ ఇవ్వడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత తెలిపారు. కుక్క కాటు కు గురి అయిన ఆ ముగ్గురికి గ్రేడ్-3 గాయాలు కావడంతో వారిని వెంటనే మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆస్పత్రికి ఇమ్యూనోగ్లోబిల్ ఇంజక్షన్ కొరకు 108 వెహికిల్‌లో పంపించామని తెలిపారు. తొర్రూరులో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తొర్రూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి కూడా తెలియచేయడం జరిగిందని డాక్టర్ జ్వలిత తెలిపారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి వీధీ కుక్కల బారి నుండి చిన్నపిల్లలు, ప్రజలను కాపాడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

డీఎస్సీలో ర్యాంకు సాధించిన వైష్ణవికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-కొత్తగూడ



మండలంలోని రామన్న గూడెం గ్రామంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఉద్యోగం సాధించిన గుగ్గిళ్ళ వెంకన్న-పుష్ప దంపతుల కుమార్తె వైష్ణవి 156 ర్యాంకుతో ఉద్యోగం సాధించి గ్రామంలో ఆదర్శంగా నిలిచారని, రామన్నగూడెం తండా మాజీ సర్పంచ్ బానోతు సుగుణ కిషన్‌నాయక్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పిట్టల దేవేందర్, ఉపేందర్, ఈసం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుధీర్, బానోతు బాలాజీగోపాల్, నారాయణ, కొమ్మాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసేవకే అంకితమైన నూకల నరేష్ రెడ్డి..

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సంస్కరణ సభలో ఘన నివాళి..

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజకీయ ప్రముఖులు నూకల నరేష్ రెడ్డి జ్ఞాపకాలను మర్చిపోలేమని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. మంగళవారం నరేష్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు వారు హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించి ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా అనేక ఒడిదడుగులను చవిచూసిన ఆయన చివరి వరకు ప్రజాసేవకే అంకితమై పనిచేశారని గుర్తు చేశారు. వారి వెంట ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య కళ వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికోమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, అభినవరెడ్డి పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోత్ రామ్‌లాల్, కాలం రవీందర్ రెడ్డి గంధసిరి అంబరీష, అశోక్, తదితరులు ఉన్నారు.

పదవులకు ఆశపడని నేత నూకల నరేష్ రెడ్డి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో ఘన నివాళి..

నవతెలంగాణ- మరిపెడ



రాజకీయ ప్రముఖులు జిల్లాలో పేరు ప్రఖ్యాతి గాంచిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఏనాడు పదవుల కోసం వెంపర్లాడలేదని, ప్రజల కోసం సేవ చేశారని పైరవులు చేసి పదవులు తెచ్చుకుంటున్న ఈరోజుల్లో నిబద్ధత కలిగిన రాజకీయ నాయకుని కోల్పోవడం జిల్లా రాజకీయాలకు తీరని లోటు ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మంగళవారం నరేష్ రెడ్డి సంస్మరణ సభ ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు అభినవరెడ్డిని పరామర్శించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నరేష్‌రెడ్డి పదవి లేకున్నా ప్రజల కోసం పనిచేశారని అలాంటి వారసత్వాన్ని వారి కుమారులు కొనసాగించాలని ఆక్షేపించారు. ఈకార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, నూకల అభినవరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సూర్న పు సోమయ్య, అలువాల వీరయ్య, మండల కార్యదర్శి దుండి వీరన్న, ఆర్గనైజర్ బాణాల రాజయ్య, నరేష్‌రెడ్డి ఆత్మీయులు కాలం రవీందర్‌రెడ్డి, గంధసిరి అంబరీష, పానుగోతు రామ్‌లాల్, మెంచు అశోక్, సోమవరపు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నరేష్‌రెడ్డి దశదిన కర్మకు హాజరైన బీఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ ఉద్యమ నాయకులు, సీనియర్ రాజకీయ నాయకులు స్వర్గీయ నూకల నరేష్‌రెడ్డి దశదినకర్మకు రాజకీయ నేతలు భారీగా హజరై వారి చిత్రప టానికి పూలమాలలతో నివాళులర్పి ంచారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, ఖమ్మం ఎంపీ ఆర్.రఘురాంరెడ్డి, శాసనసభ డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ మంత్రి ధరంసోత్ రెడ్యానాయక్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ జెడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, కుడితి మహేందర్‌రెడ్డి ,జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

నకిలీ మందులు అమ్మితే చర్యలు

సీడ్స్, ఫెస్టిసైడ్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-బయ్యారం:




మండలంలోని కొత్తపేట గ్రామంలో మంగళవారం మహబూబాబాద్ డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) ఏ.శ్రీనివాసరావు పురుగు మందుల షాపుల్లో అకస్మికంగా తనిఖీలు చేపట్టారు. కొత్తపేటలోని ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం, శ్రీదివ్య ఫెర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్, కర్ష క్రాంతి ఫర్టిలైజర్‌స అండ్ సీడ్స్, సాయిబాబా ట్రేడర్స్ షాపులలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాంజీనాయక్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో భాగంగా పురుగు మందులకు సంబంధించిన ఈ బిల్‌బుక్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, స్టాక్ రిజిష్టర్ అదే విధంగా ఎరువులకు సంబంధించిన లైసెన్స్‌లో ఇంక్లూషన్ ఉందా లేదా గ్రౌండ్ బ్యాలెన్స్, ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సరిగా ఉందా లేదా అని తనిఖీలు చేశారు. పీసీలు లేని షాపుల యజమానుల మీద ఆగ్రహం చేశారు.. నకిలీ పురుగు మందులు అమ్మినట్లు రుజువైన లేదా షాపుల్లో పెట్టుకున్న షాప్ యజమానుల మీద కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. షాప్ యజమానులు నియమ నిబంధన ప్రకారం విక్రయాలు చేపట్టాలని సూచించారు

ఆర్టీసీ సిబ్బంది తీరుతో.. ఇబ్బందుల్లో ప్రయాణికులు

సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు ఆర్టీసీ యాజమాన్యం సిబ్బంది తీరుపట్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. తొర్రూర్ నుంచి ఉప్పల్ జగద్గిరిగుట్ట, ఉప్పల్ నుండి తొర్రూర్‌కి వెళ్ళే పలు బస్సుల్లో దసరా పండుగ ప్రాముఖ్యతను పురస్కరించుకొని తిరుగు ప్రయాణమైన ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరగడంతో, తొర్రూర్ డిపో బస్సు బోర్డు కనిపించకుండా కర్టెన్ వేస్తున్న ఆర్టీసీ నిర్వాహకుల తీరుకు ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండులోకి బస్సు రాకముందే రోడ్డుపైనే ప్రయాణికులు పరుగులు తీసి బస్సు ఎక్కాల్సి వస్తుందన్నారు. ఈనేపథ్యంలో ముందస్తుగా బస్సు బోర్డు కనిపించకుండా ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు బోర్డుపై కర్టెన్ కప్పేస్తుండటంతో బస్టాండ్ వద్దకు వచ్చే బస్సులు ఎటు వెళ్తుందో తెలియడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అధికారులు తమ ఇష్టానుసారంగా బస్సులు తగ్గించి, బస్సుచార్జీలు పెంచడం ఏమిటని ఆర్టీసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు కల్పించుకొని తొర్రూరు ఆర్టీసీ డిపోలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

6

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

దేశాభివృద్ధిలో అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయం..

ప్రధానోపాధ్యాయుడు బండారు నరేందర్



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:
కేసముద్రం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల యందు భారత క్షిపణి శాస్త్రవేత్త, మిస్సైల్ మాంత్రికుడు, మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మొదటగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు నరేందర్, ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి కలాం కృషి అద్వితీయమన్నారు. అహర్నిశలు దేశ అభివృద్ధి కోసం పరితపించి శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా, అగ్రరాజ్యాల సరసన నిలబెట్టడానికి పునాదులు వేసిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాచకొండ ఏకాంబరం, బేతి సత్యనారాయణ, సదానందం, వేముల నాగేందర్, రాగి భిక్షపతి, మహంకాళి ఏకాంబరం, రాజేంద్ర చారి, బాసాని బాలశౌరెడ్డి, కడారి రాములు, మార్గం శ్రీనివాస్, పార్వతి, ఓడపల్లి రాము, మహమ్మద్ జుబేర్ అలీ, పిడి కొప్పుల శంకర్, గడపురం నాగ రాజు, ఉట్ల నవీన్, ఎ.సునీల్, ఎస్.రాధ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్



అక్టోబర్ 20న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

టీయూసీఐ నాయకులు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు
భారతదేశంలో 14 రాష్ట్రాల్లో బలమైన నిర్మాణం కలిగి ఉన్న కార్మిక వర్గం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)లో ఐఎఫ్‌టీయూను విలీనం చేసే అక్టోబర్ 20 ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఆయూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం తొర్రూర్‌లోని రిక్షా ఎగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కావాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు కావాలని, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులు రద్దు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలని తదితర డిమాండ్లపై జరుగు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పాడియా బికు, గుండాల సోమనరసయ్య, రిక్షా హమాలి అధ్యక్షులు మంగళపల్లి సాయిలు, ఉపాధ్యక్షులు టి.యాకయ్య, వడ్లకొండ లక్ష్మయ్య, శ్రీను, రాజు, మహేష్, వెంకన్న, రాము, రమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి..



నవతెలంగాణ- దంతాలపల్లి
భారతదేశంలో 14 రాష్ట్రాల్లో బలమైన నిర్మాణం కలిగి కార్మిక వర్గం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ)లో ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘంను వీలీనం చేసే అక్టోబర్ 20 ఛలో హైదరాబాదులో జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. మంగళ వారం దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద, పెద్ద ముప్పారంలలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పోస్టర్,కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు రద్దు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలని తదితర డిమాండ్లపై జరుగు సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి సెగ్గం యాకయ్య, పీఎల్ వై జిల్లా అధ్యక్షులు ఏరుగొండ ప్రవీణ్ తో పాటు, వెంకన్న, దామోదర్, కిరణ్, లింగం, సాయిలు, టి.యాకయ్య లక్ష్మయ్య, శ్రీను వెంకటయ్య, రాజు, మహేష్ వెంకన్న, రాము, రమేష్, మహేందర్, యాకమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ..

నవతెలంగాణ-బయ్యారం:
మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి మంగళవారం ఎన్జీవోస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో 30 మంది గ్రామపంచాయతీ కార్మికులకు నిత్యాసర వస్తువులను మాజీ ఉపసర్పంచ్ కవిత సంపత్, మాజీ ఎంపీటీసీ మంగీలాల్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లతీఫ్, చంద్రకళ, కుమార్, వీరన్న, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నీరందక పంటలు ఎండిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ

మాజీ ఎంపీపీ, సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట
నీరందక పంటలు ఎండిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని మాజీ ఎంపీపీ సోడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ ముద్దుల గూడెం గ్రామాలలో ఎండిన పంట పొలాలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నర్సింహా నాయక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లక్నవరం చెరువు కింద వర్షాకాలం పంటలు ఎండిపోయే పరిస్థితి గతంలో ఎన్నడూ కూడా చూడలేదని, అధికారుల నిర్లక్ష్యం వల్లే పొలాలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. ఇంత పెద్ద చెరువు కింద నీళ్ల ఉండి కూడా రైతులు పంటలకు సాగునీరు అందక అరిగోస పడుతున్నారన్నారు. గాంధీనగర్,ముద్దులగూడెం రెండు గ్రామాలు కలిపి దాదాపు 100 ఎకరాల పై వరి పంట నీరందక మొత్తం వరిగడ్డి లాగా ఎండిపోవడం జరిగిందని, ప్రభుత్వ పాలకులు అధికారులు స్పందించి. వెంటనే శ్రీరామ్ పతి కాల్వకు గండ్లు ఉన్నాయో ఆ గండ్లను వెంటనే పుడిచేసి కాల్వలో ఉన్నటువంటి చెత్త చెదారం తీసేసి నీళ్ల పారిస్తే మిగిలిన వ్యవసాయమైన చేతికొచ్చే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి శ్రీరామ్ పతి కాలువలు కింద 100 ఎకరాలు ఎండి చేతికి రాకుండా ఉన్నాయో వాటిని వెంటనే సర్వే చేసి లెక్క తీసి ఒక ఎకరానికి రూ.50,000 నష్టపరిహారం ఇస్తే తప్ప రైతులకు న్యాయం జరగదన్నారు.. రైతులు ఇప్పటికే రూ.25 వేల నుండి రూ.30,000 వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని,. రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. నష్టపరిహారం ఇయ్యకపోతే లక్నవరం చెరువు కింద రైతులు ఆత్మహత్యలే శరణ్యమని, లక్నవరం చెరువు అంటే మామూలు విషయం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలకులు అధికారులు వెంటనే స్పందించి కాలువలు చెత్తాచెదారం తీసేసి గండ్లు పూడిచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ లావుడియా రామచందర్, లాకావత్ చందూలాల్, పస్రా గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి, నాయకులు అజ్మీర సురేష్, చుక్క గట్టయ్య, బానోతు మంక్యానాయక్, బానోత్ సంతోష్, తేజావత్ హరి సింగ్, రస్పూత్ రవీందర్, బానోతు రాజేశ్వరి, లావుడియా బాలు, బానోతు లాలు, పుర్రి వీరయ్య, మల్లె బోయిన రఘు, భూక్య లక్ష్మణ్, మా లోత్ మార్య, తుడుసు కొండయ్య, మాలత్ సంతోష్, లాకావత్ సంజీవ, మారబోయిన సారయ్య, బానోత్ రాములు, దారావత్ కాశీం, లౌడియ హరి, మాలోతు శ్రీను, మల్లయ్య, మాలోతు చిన్న, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు ఎవరైనా స్వతహాగా రావచ్చు..

ఎవరు కూడా మధ్యవర్తులను తీసుకొని రావద్దు

గ్రామసభలో ములుగు సీఐ వి.శంకర్

నవతెలంగాణ- ములుగు
పోలీస్ స్టేషన్‌కు ఎవరైనా స్వతహాగా రావచ్చునని, ఎవరు కూడా మధ్యవర్తులను తీసుకొని రావద్దని ములుగు సీఐ వి.శంకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు కన్నాయి గూడెం, అంకన్నగూడెం గ్రామాలలో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈగ్రామసభలో గ్రామ స్థాయిలో పనిచేస్తున్న అందరి ప్రభుత్వ అధికారులను భాగస్వాములను చేశారు. జీపి సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్, విద్యుత్‌శాఖ ఇలా అందరి సమన్వయంతో గ్రామ స్థాయిలో వారికి ఎదురయ్యే సమస్యలను తెలుసుకొని వాటిని మినిట్స్ రూపం లో రాసుకొని వాటిని మండల స్థాయి లో అయితే ఎస్‌హెచ్‌వో లెవెల్ లో ఇంకా పెద్దవి అయితే ఉన్నత అధికారులు అన్ని శాఖల సమన్వయంతో పరిష్కరించుట జరుగుతుందన్నారు.



ప్రజలకు ఎదురయ్యే సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈసమస్యల పరిష్కారానికి పోలీసులుగా తమ వంతు తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అన్నిశాఖల సమన్వయంతో పనిచేసి గ్రామాలలో నేరాలను నిరోధించేందుకు, పౌరులలో నేర ప్రవృతిని తగ్గించేందుకుగాను గ్రామస్థుల అందరిని భాగస్వాములను చేసి వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారాల తో పాటు వారి సలహాలు సూచనలను తీసుకున్నారు. ఈసమావేశంలో సిబ్బంది, కన్నాయి గూడెం, అంకన్నగూడెం గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోచాపూర్ దర్గా వద్ద ఘనంగా గ్యార్మీ పండుగ ఉత్సవాలు





నవతెలంగాణ -తాడ్వాయి
గ్యార్మీ పండుగ పురస్కరించుకొని మంగళవారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధిలోగల పోచాపూర్ హజ్రత్ బాబా యాకుబ్ షావలి దర్గా వద్ద ముజావర్ (ప్రెసిడెంట్) బడేసాబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున ఘనంగా గ్యార్మీ(జెండా) పండుగ నిర్వహించారు. దర్గా వద్ద విద్యుత్ దీపాలంకరణ చేశారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్యార్మీ షరీఫ్ జెండాతో పోచాపూర్ గుట్ట ప్రాంతంలోని వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువ్వా చేపట్టారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో హజ్రత్ సయ్యద్ దిన యాకూబ్ షా వలి రహమతుల్లా, ముజావర్, బడేసాబ్, వారి కుమారుడు సమీర్, షేక్ యాకూబ్, పెరేజ్, మహమ్మద్ ఉస్మాన్, బాబు, అన్వర్ అలీ, పునెం కోటేష్, దాని పరిసర గ్రామాలైన పోచాపూర్, బొల్లెపల్లి, నర్సాపూర్ (పీఎల్), అల్లిగూడెం కొడిశాల, లింగాల తదితర గ్రామాల పెద్దలు యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్

బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు



భారతరత్న, దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్‌లు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్ బాబు, కవిరాజ్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుధాకర్, యాకన్న, సతీష్, సుభాష్ అధ్యాపకేతర బృందం ప్రదీప్, గౌరీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్.. భారీ ర్యాలీ..

నవతెలంగాణ-మహబూబాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, కౌలు రైతులకు భూమి యజమానులకు వర్తించే అన్ని సబ్సిడీలను పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మానుకోటలో భారీ ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శన తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటిందని, ఎన్నికల ప్రణాళిక ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయిందన్నారు ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారెంటీల్లో అర్హులైన వారితో హడావుడిగా దరఖాస్తులను స్వీకరించి వాటిని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడానికి పూనుకోలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు లక్షల మంది రైతుల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఆందోళన ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, గూగులోత్ సక్రు, ఊడుగుల లింగన్న, ఆలకుంట్ల సాయిలు, ఎం.యాకయ్య, భరత్, సామ పాపయ్య, లక్ష్మయ్య, కోటేష్ జి.గణేష్ ఎండీ. జబ్బార్, చీర యాకయ్య కుకముడి యాకయ్య అనిత, కల్పన, మునిత పుష్ప, యాకాంబరం, మామిడి వెంకన్నలు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి రిమాండ్‌కు తరలింపు..

నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈసందర్భంగా నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు మాట్లాడుతూ తొర్రూరు మండలంలోని సోమవారం కుంట తండా శివారు తులసియా తండాకు చెందిన బానోతు నవీన్ అనే వ్యక్తి నెల్లికుదురు మండలంలోని చుట్టూ పక్కల గ్రామాలలో, మండలాలలో తాళం వేసి ఉన్న ఇండ్లలో పగలు సమయాలలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. కలాం జయంతి వేడుకలు

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలో ఆరోగ్యమే మహాభాగ్యమనే నినాదంతో స్థాపి తమైన టువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గూడూరు మండల కేంద్రంలో అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ ఖాసీం, అధ్యక్షులు భూక్య బాలునాయక్‌లు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధన కోసం మన వంతు మనం ఎంతో కొంత పాత్ర పోషించవలసి ఉంటుందని అబ్దుల్ కలాం గారి అడుగుజాడల్లో నడుచుకుంటూ మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మండల కేంద్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి మన వంతు మన పాత్ర పోషించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి పెనుక ప్రభాకర్, ట్రెజరర్ బత్తుల శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ, సీనియర్ వాకర్స్ స్వామి, ప్రచార కార్యదర్శి వాంకుడోత్ గోపీనాథ్, మూయబోయిన వెంకన్న, నునావత్ వీరన్న, వాంకుడోత్ కొమ్ములు, బాబు, రవి, మహేష్, శ్రీనివాస్, సారయ్య, లక్ష్మయ్య, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల వార్డెన్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి

అదనపు కలెక్టర్ లెనిన్‌వాత్సల్ టోప్పో

నవతెలంగాణ-గార్ల:



సంక్షేమ వసతి గృహాల వార్డెన్‌లు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో ఆదేశించారు. స్థానిక ఎస్సీ, బిసి బాలికల వసతి గృహాలను అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, మరుదుదొడ్లను పరిశీలించి వసతి గృహాల అధికారులకు పలు సూచనలు చేశారు. నిత్యం అందుబాటులో ఉంటూ విద్యార్థులకు మెనూ అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ వెంట తహశీల్దార్ రవీందర్, ఎంపీడీవో మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రంమండలంలోని కేసముద్రం విలేజ్ వివేకవర్ధిని హైస్కూల్‌లో మంగళవారం మాజీ భారత రాష్ట్రపతి ఎపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారత క్షిపణి పితామహుడు, మానవతావాది, మిస్సైల్ మాన్, భారతరత్న ఇలా ఎన్నో అవార్డులు తీసుకున్న వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గొప్ప వ్యక్తి కలాం అన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని యువతకు గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గార్ల:

భారతరత్న, మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని సీతంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ఆయన నేర్పని విలువలు, విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు పాటించాల్సిన మెళకువలు, శాస్త్రవేత్తగా టెక్నాలజీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 15వ తేదీన ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా డిక్లేర్ చేసిందని, ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను ఈసందర్భంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు షంషాద్ భేగం, బానోత్ శ్రీనివాస్, సభ్యులు సంపసాల ఉపేందర్ రావు, బి.సర్వేష్, ఎం.భాస్కర్, జి.వెంకన్న, రాజు, వీరభద్రం, రాంచంద్రు, దారియ్యా, జానీ, షఫీ, పంచాయతీ కార్యదర్శి అభిలాష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

బయ్యారం:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరస్వామి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి అనంతరం ఆయన దేశానికి చేసినటువంటి సేవల గురించి అనేక విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో

తొర్రూర్ రూరల్:

చెర్లపాలెం ప్రభుత్వ పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి సంధర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జంగా తనూజా కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. .అనంతరం పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన తెలుగు భాషోపాధ్యాయులు సూరం ఉపేందర్ రెడ్డి కలాం జీవితం వారు చెప్పిన కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి అనే సూక్తి నేటి తరానికి ఆదర్శంమన్నారు. వారు ఈ దేశానికి శాస్త్ర వేత్తగా, రాష్ట్రపతిగా చేసిన సేవల వల్లనే భారత రత్న అనే బిరుదు వచ్చిందన్నారు. ఈకార్యక్రమం లో జయపాల్ రెడ్డి, కృష్ణ, యాకుబ్‌అలీ, కరుణాకర్, స్వర్ణలత, మల్లయ్య రాధాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

